
కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
శుక్రవారం 10, జనవరి 2025 16 పేజీలు



## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రపంచ వేదికపై ప్రసంగించాలి




కలెక్టర్ పమేలా సత్పతి

16లో..

# అపరఅయోధ్యలో.. నేడు వైకుంఠద్వార దర్శనం..



2లో..

## సర్వంగా సుందరంగా ముస్తాబైన రాములోరి ఆలయం..



**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** కలియుగంలో.. ఈహలోక వైకుంఠంగా ఉత్తర తెలంగాణ ప్రాంతంలో అపర అయోధ్యగా కరీంనగర్ జిల్లాలో ఏకైక అతిపెద్ద రాములోరి ఆలయంగా ప్రసిద్ధి గాంచిన, హుజురాబాద్ నియోజకవర్గంలోని ఇల్లందకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతరామచంద్రస్వామి ఆలయంలో, నేడు అంగరంగ వైభవంగా వైకుంఠ ఏకదశిని ముక్కోటి ఏకదశిగా పిలువబడుతున్న ఈ పవిత్ర పర్వదినాన కరీంనగర్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, వరంగల్, హన్మకొండ, జయశంకర్ భూపాలపల్లి, హైద్రాబాద్ మహానగరాల నుండి ఈరోజు ఇల్లందకుంట రాములోరి ఆలయంలో శ్రీ మహా విష్ణువు రూపంలో ఉన్న శ్రీమన్నారయున్ని ఉత్తర ద్వార దర్శనం చేసుకుని, భక్తులు తన్మాయత్వానికి గురవుతారు. ఈ సందర్బంగా ఇల్లందకుంట శ్రీ సీతరామచంద్రస్వామి దేవాలయాన్ని రాష్ట్ర ప్రభుత్వం పక్షాన ఆలయ ఈవో దేవాలయాన్ని సప్తవర్ణాల పుష్పాలతో, విద్యుత్ దీపాలతో దేదివ్యమానంగా అలంకరించారు.

10వ తేది శుక్రవారం తెల్లవారుజామున వైకుంఠద్వారాలు తెర్చుకోవడంతోనే శ్రీదేవి, భూదేవి అమ్మవార్లతో శ్రీ మహా విష్ణువు దర్శనం ఇవ్వనున్నారు. వైకుంఠ ఏకదాశి హితివృత్తంలోకి వెళ్తే.. నాటి త్రేతయుగం నుండి నాటి కలియుగం వరకు వైకుంఠ ఏకదశినే ముక్కోటి ఏకదశిగా పిలుస్తుంటారు. సౌరమానం ప్రకారంగా మార్గశిర పుష్యమాసంలో వచ్చే శుక్ల ఏకదశిని వైకుంఠ ఏకదశిగా పాటిస్తూ ఉంటాం. ఈ వైకుంఠంలో శ్రీ మహావిష్ణువు కొలువై ఉండే స్థానం. ఆ రోజును ప్రత్యేకంగా పురస్కరించుకుని, తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంతో పాటు శ్రీరంగం, తిరువనంతపురం, యదగిరిగుట్ట, భద్రాచలం ఆలయాలతో సమానంగా తెలంగాణ రాష్ట్రంలో నేడు శుక్రవారం శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ సీతరామచం ద్రస్వామి, శ్రీ లక్ష్మి నర్సింహా స్వామి,..

## మాఘ అమావాస్య జాతర ఆధ్యాత్మిక శోభతో ఘనంగా నిర్వహించేందుకు చర్యలు



ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

16లో..

# ఆర్టీసీ బస్సును ఢీ కొట్టిన లారీ

### ఇద్దరు ప్రయాణికులకు తీవ్ర గాయాలు

శంకరపట్నం, ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని తాడికల్ గ్రామ శివారులో గురువారం ఆర్టీసీ బస్సును,వెనుక నుంచి వచ్చిన లారీ బలంగా ఢీ కొట్టింది.ఈ ప్రమాదంలో ఆర్టీసీ బస్సును లారీ ఢీకొట్టడంతో పలువురు ప్రయాణికులు గాయపడ్డారు. కరీంనగర్వరంగల్ జాతీయ రహదారిపై, గురువారం కరీంనగర్ నుంచి హుజూరాబాద్ వైపు ఆర్టీసీ బస్సు వెళ్తున్న క్రమంలో తాడికల్ గ్రామ శివారులో ఆర్టీసీ బస్సును వెనుకనుంచి లారీ ఢీ కొట్టినట్లు స్థానికులు చెబుతున్నారు.





2లో..



2లో..

# ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు

### ముగ్గురు మావోయిస్టులు మృతి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ సుక్మా జిల్లాల సరిహద్దు అటవి ప్రాంతంలో భద్రతా బలగాలకు మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి.ఈ ఎదురు కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతిచెందారు. మావోయిస్టులే లక్షంగా కూబింగ్ చేపట్టిన భద్రతా బలగాలకు మావోలు తారసపడటంతో ఇరువురి మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయి.అడపదడపా కొన్ని గంటలపాటు కాల్పులు జరిగాయి.

# అపరఅయోధ్యలో.. నేడు వైకుంఠధ్వార దర్శనం..





మొదటి పేజి తరువాయి..

శ్రీ కృష్ణ పరమాత్ముని ఆలయాలలో ఈ రోజు వైకుంఠద్వార దర్శనాలు కన్నుల పండుగగా జరుగుతాయి. ఈ రోజు ఇల్లందకుంట శ్రీ సీతరామచంద్రస్వామి ఆలయం, జమ్మికుంట పట్టణంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం, సీతరామచంద్రస్వామి ఆలయం, గీతామందిర్, హుజురాబాద్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం, సీతరామచంద్రస్వామి ఆలయం, సింగాపూరంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం, కొత్తగట్టులోని మత్స గిరింద్రస్వామి ఆలయాలలో ఈ రోజు ఆ వైకుంఠనాధున్ని భక్తులు వేలాదిగా తరలివచ్చి దర్శించుకుంటారు. ఈ వైకుంఠ ఏకదశి సందర్భంగా భక్తులు దీక్షలతో, భక్తిశ్రద్దలతో ఆ వైకుంఠవాసున్ని వైకుంఠప్రాప్తి కలగాలని మోక్షం ప్రసాదించాలని శ్రీ మహావిష్ణువును వేడుకుంటారు. నాటు దేవతలకు బాధలు, కష్టాలు నివారించిన ఏకదశి కాబట్టి ముక్కోటి ఏకదశి అయింది. ఈ పర్వదినాన శ్రీ మహావిష్ణువు గరుడ వాహనంపై ముక్కోటి దేవతలతో కలిసి, భూలోకానికి సంచారం నిమిత్తం వస్తాడని అష్టదశ పురాణాలు వివరిస్తున్నాయి. ఏకదాశి అంటే ఐదు కర్మేంద్రియాలు, ఐదు జ్ఞానేంద్రియాలు కలిపి, పది కాగా, మనస్సు తో పదకొండు అంటే ఏకదశి అవుతుంది. ఈ పవిత్రమైన భక్తితో ఇహలోకంలోని వైకుంఠవాసుడు, భూలోకానికి వచ్చిన పవిత్రదినం ముకో ్కటి ఏకదశిగా, వైకుంఠ ఏకదశిగా విరాజిల్లుతుంది. ఈ పవిత్రదినాన్ని పురస్కరించుకుని, శ్రీ మన్నారయుని ఆలయాలు విద్యుత్ దీపాల వెలుగులో దైదివ్యమానంగా వెలిగిపోతున్నాయి. ఈ ముక్కోటి ఏకదశి పర్వదినం సందర్భంగా కరీంనగర్, వరంగల్, హన్మకొండ, హుజురాబాద్, భూపాలపల్లి ప్రాంతాల నుండి ఇల్లందకుంట శ్రీ సీతరామచంద్రస్వామి ఆలయానికి అర్టిసీ ప్రత్యేక బస్సు లు నడిపిస్తున్నాయి.

## హెచ్ఎం పీవీ వైరస్ ప్రజల్లో అవగాహనపై కరపత్రం ఆవిష్కరణ అభినందనీయం

ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

హెచ్ఎం పీవీ వైరస్ ప్రజల్లో అవగాహన పై కరపత్రం ఆవిష్కరణ ఎంతో అభినందనీయమని జగిత్యాల ఎమ్మెల్యేసంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో హెచ్ఎంపివీ. వైరస్ వ్యాప్తి పై భయం వీడుదాం జాగ్రత్తలు పాటిద్దాం అవగాహన కరపత్రాన్ని ఆవిష్కరించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. హెచ్ఎంపివీ వైరస్ వ్యాప్తి చెందుతుందని వైరస్ పట్ల ప్రజల్లో అవగాహన జాగ్రత్తలకు కరపత్రం ఆవిష్కరించడం అభినందనీయం అన్నారు. కరపత్రం ఆవిష్కరణ ద్వారా ప్రజల్లో పలు సోషల్ మీడియా వేదికలలో వస్తున్న తప్పుడు ప్రచారాలకు ప్రజల్లో అవగాహన పెరుగుతుందని, భయం లేకుండా జాగ్రత్తలను పాటిస్తారని అన్నారు. ఇటీవల ఐఎంఏ ఆధ్వర్యం లో కుక్క కాటు, పాము, తెలు కాటు వంటి చికిత్సలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది అని, జూనియర్ వైద్యులకు చికిత్స మెలకువలు శిక్షణ ఇచ్చారని అభినందించారు ఎమ్మెల్యే. రోగం వచ్చాక చికిత్స కన్నా రోగం రాకుండా జాగ్రత్తలు పాటించడం ఉత్తమ మార్గం అన్నారు ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ హేమంత్, ప్రధాన కార్యదర్శి ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి డా. సుధీర్, డాక్టర్ వోడ్నాల రజిత తదితరులు పాల్గొన్నారు.





## ఆరోగ్యకేంద్రాల నిర్మాణ పనుల్లో జాప్యం పట్ల కలెక్టర్ అసంతృప్తి

పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్షా..



ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణ పనుల్లో జాప్యం పట్ల జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అసంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీ రాజ్, టిజియం ఎస్ఐడిసి ఇంజనీరింగ్ అధికారులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనుల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భాగిర్తిపేట, చెన్నపురం, రంగయ్యపల్లి, సుల్తాన్‌పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నవంబర్ 2022 సంవత్సరంలో పూర్తి చేయాల్సి ఉందని ఎందుకు పూర్తి చేయలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిధులు మంజురు చేసినా ప్రజావసరాల పనుల్లో ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జాప్యం కారణంగా ప్రజలకు ఆరోగ్య సేవలు అందడంలో ఆటకం కలుగుతుందని అన్నారు. తక్షణమే కాంట్రాక్టర్‌ను మార్చి పనులు ప్రారంభించాలని కాంట్రాక్టర్ల ద్వారా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తాడిచర్ల, మహాముత్తారంలో వైద్యుల నివాస గృహాలు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. గోరికొత్తపల్లి, జడలపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణ పనులు ప్రారంభించాలని పీఆర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మల్హార్ మండల వల్లెంకుంటలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నిర్మాణానికి ప్రతిపాదనలు అందచేయాలని సూచించారు. నీతి ఆయోగ్ నిధులతో వైద్య శాఖకు మంజూరు చేసిన పరికరాలు వినియోగంపై నివేదికలు అందచేయాలని వైద్యాదికారులను ఆదేశించారు. పలిమేల, ఘోరి కొత్తపల్లి మండలాల్లో 108 అంబులెన్స్‌లు మంజూరుకు ప్రతిపాదనలు అందచేయాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, పిఆర్ఈ వెంకటేశ్వర్లు, సిపిఓ బాబురావు, టిజిఎంఐడిసిఈ ప్రశాంత్ పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సును ఢీ కొట్టిన లారీ

మొదటి పేజీ తరువాయి..

లారీ డ్రైవర్ అతివేగంతో, అజాగ్రత్తతో వెనుక నుంచి డీ కొట్టడంతోనే బస్సు లో ప్రయాణిస్తున్న ఇద్దరు ప్రయాణికులకు తీవ్ర గాయాలైనట్లు సమాచారం. అది గమనించిన స్థానికులు 108కి సమాచారం అందించడంతో, గాయపడిన వారికి ప్రథమ చికిత్స అందించి, వారిని వెంటనే కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్టం జరుగలేదు. ఈ ఘటనలో ఆర్టీసీ బస్సు వెనుక భాగం పాక్షికంగా దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు బస్సు ను, లారీని స్టేషన్ కి తరలించారు. బస్సు డ్రైవర్ మాతంగి శ్రీధర్ ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ రాకేష్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రవి తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు

మొదటి పేజీ తరువాయి..

కాల్పుల అనంతరం ఆ ప్రాంతాన్ని గాలించిన బలగాలకు ముగ్గరి మృతదేహాలు లభ్యంఅయ్యాయి. ఈ ఎదురుకాల్పుల్లో డిఆర్‌జి కోబ్రా బెటాలియన్ ఎస్‌టిఎఫ్ మరియు సిఆర్‌పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు. ఎదురుకాల్పుల ఘటనపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

## వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కరిసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహా ను వారి కార్యాలయం లో గురువారంకలిసి వినతి పత్రాన్ని అందజే సినా జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ జగిత్యాల పట్టణములో మంజూరైన వైద్య కళాశాల భవన నిర్మాణాము పనులు నిలిచిపోయి వున్నవని, ముఖ్యముగా వైద్య కళాశాల భవనము నిర్మాణము నిలిచిపోవడం వల్ల ఇబ్బంధిగా వున్నదని, మరియు వైద్య కళాశాల ప్రిన్సి పల్ పోస్ట్ ఖాళీగా వున్నది. అలాగే జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ పోస్ట్ కూడా ఖాళీగా వున్నదని, అందువల్ల నిర్వహణ కష్టముగా ఉన్నదని ,వైద్య కళాశాల కు అనుబంధ 200 పడకల ఆసుపత్రి మంజూరీ కాలేదని దీనివలన వైద్య కళాశాల గుర్తింపుకు ఇబ్బంధిగా వుండగలదని కావున వైద్య కళాశాల భవనము తో పాటు అనుబంధ అసుపత్రి వెంటనే మంజూరీ చేయగలరని, మరియు ఖాళీగా వున్న, ప్రిన్సి పల్, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ పోస్ట్ లు కూడ వెంటనే భర్తీ చేయగరని వినతి పత్రాన్ని అందజేయగా మంత్రి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు తెలిపారు.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను కలిసిన పంచాయతీ రాజ్ ఈ ఈ



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా పంచాయతీ రాజ్ ఈ ఈ గా నూతనంగా నియామకం అయిన ఎన్. లక్ష్మణ్ రావు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని వారి నివాసం లో మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. వెంట డిఇ లు మిలింద్, గోపాల్, అశ్విన్, అధికారులు, తదితరులు ఉన్నారు.

## నేడు కోటగుళ్లలో ముక్కోటి ఏకాదశి ప్రత్యేక పూజలు

గణపురం జనవరి 9 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ధనుర్మాస ఉత్స వాల్లో భాగంగా శుక్రవారం ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ తెలిపింది. ఉదయం గణపతి నందీశ్వరుని పూజ అనంతరం స్వామివారికి ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ఆధ్వర్యంలో రుద్రాభిషేకం నిర్వహించి పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించనున్నారు. ప్రతి సంవత్స రం నిర్వహించే పూజా కార్యక్రమాలు శుక్రవారం కూడా కొనసాగుతాయని పరిరక్షణ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ పూజా కార్యక్రమాలకు పెద్ద ఎత్తున భక్తులు హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని విజ్ఞప్తి చేశారు.

# విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుంది

**- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్**

ధర్మపురి ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సంక్షేమంతో పాటు వారి విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మధ్యాహ్న భోజన పథకం కింద ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం అందిస్తున్న వంట పాత్రల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో గుడివాడ నిర్వహించగా లక్ష్మణ్ కుమార్ హాజరై వాటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని కొన్ని సమస్యలు తమ దృష్టికి వచ్చాయని, మధ్యాహ్నం భోజనం వండే కార్మికుల వేతనాల పెంపు గురించి, విద్యార్థులకు అందించే గుడ్డు ధరలు పెంచే విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. అలాగే సిలిండర్లు అవసరమున్న పాఠశాలలను గుర్తించి నివేదిక ఇవ్వాలని ఎంఈఓ కు స రాచించడం జరిగిందని , వాటి సమస్యలను సైతం పరిష్కరిస్తామని అన్నారు. మధ్యాహ్నం భోజనం ఎట్టి పరిస్థితుల్లో నాణ్యతగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సంగి సత్తమ్మ, ఎంఈఓ సీతాలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,

## నేరాలు-దారుణాలు

### బొగ్గు అక్రమంగా తరలించేందుకు లోడింగ్ చేసిన ట్రాక్టర్ పట్టివేత

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ఎల్కలపల్లి గేట్ పోచమ్మ గుడి వద్ద ఉన్న రైల్వే ట్రాక్ పక్కన బొగ్గు లోడ్ అవుతుందని నమ్మదగిన సమాచారం మేరకు సింగరేణి ఆర్జీ 2 సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహమ్మద్, షిఫ్ట్ జమేదార్ సంపత్, విజయ్ కుమార్, ఎంటిఎఫ్ గార్డ్స్ వాయిలాల రమేష్, రత్నం, దేవదాస్, ఇంటెలిజెన్స్ గార్డు నీలం రవి దాడులు నిర్వహించారు. ఈ దాడిలో బొగ్గుతో ఉన్న టిఎస్ 22టి 0658 నెంబర్ గల ట్రాక్టర్‌ను పట్టుకున్నారు. అప్పటికే తమను గుర్తించి డ్రైవర్, గుర్తు తెలియని వ్యక్తులు అక్కడి నుంచి పరారయ్యారని తెలిపారు. బొగ్గు లోడ్‌తో ఉన్న ట్రాక్టర్‌ను తీసుకొని వచ్చి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలో ఉంచడం జరిగిందని, రికవరీ చేసిన బొగ్గును వేమెంట్ చేయగా 6టన్నులుగా గుర్తించామని, దీని విలువ సుమారు 18వేల రూపాయలుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా జిఎం బి.వెంకటయ్య సెక్యూరిటీ సిబ్బందిని అభినందించారు.

## అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందించడంలో కీలకంగా వ్యవహరించాలి

**- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



అర్హులైన వారికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అందించడంలో ప్రభుత్వ అధికారులు కీలకంగా వ్యవహరించాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సూచించారు. ఎన్‌టిపిసి మిలినీయం హాల్‌లో పాలకుర్తి, అంతర్గాం మండలాల అధికారులతో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ గురువారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకుర్తి, అంతర్గాం మండలాల పరిధిలో ఉన్నటువంటి ప్రజలకు ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ప్రభుత్వ పథకాల పని తీరును అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు అమలువుతున్న 6 గ్యారెంటీలు లబ్ధి పొందుతున్న ప్రజల ఆలోచన విధానం ఏ విధంగా ఉందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 26 నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధమవుతుందని, ఈ తరుణంలో అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలు విషయంలో పడక్బందీగా వ్యవహరించాలని అధికారులకు తగు సూచనలు చేశారు.

## పెండింగ్ లో ఉన్న స్కాలర్‌షిప్ లను వెంటనే విడుదల చేయాలి

**- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర రాకేష్**


బోయినిపల్లి, ప్రభాత వార్త:




బోయినిపల్లి మండల కేంద్రంలో మోడల్ స్కూల్ రోడ్డు నిర్మాణం మధ్యలో ఆగిపోవడం వలన విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఎమ్మార్వో కి ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర రాకేష్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని బోయినిపల్లి మండల మోడల్ స్కూల్ రోడ్డు నిర్మాణం మధ్యలో ఆగిపోవడం వల్ల చాలామంది విద్యార్థులు కాలేజీలోకి వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నటువంటి పరిస్థితి ఏర్పడతుందని, అదే విధంగా మోడల్ కాలేజ్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం లేకపోవడం వల్ల చలికాలం సమయంలో ప్రొద్దున లేచి వంట చేసుకోవడానికి అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నటువంటి పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని, అదే విధంగా బోయినిపల్లి మండల కేంద్రంలో బస్సు సౌకర్యాలు మారుమూల గ్రామాల నుండి వచ్చే విద్యార్థులకు అనేకంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయి కాబట్టి తక్షణమే ఈ సమస్యల పైన ప్రభుత్వం స్పందించి ఉన్నతాధికారులు స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలని, భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎమ్మార్వోకి వినతి పత్రాలు అందించడం జరిగిందని, విద్యార్థులంతా కలుపుకొని ఉద్యమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సాత్విక్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ సర్వసభ్య సమావేశం

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



కాల్వ శ్రీరాంపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో నూతన పాలకవర్గ కమిటీ తొలి సర్వ సభ్య సమావేశం గురువారం చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి అద్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తహసిల్దార్ ఎండి వకీల్ డిఎంఓ ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్కెట్‌కు సంబంధించి 2024 అక్టోబర్, నవంబర్ డిసెంబర్, నెలలలో సంవత్సర ఆర్థిక బడ్జెట్, మార్కెట్ అభివృద్ధిలో భాగంగా మార్కెట్ యార్డ్ నందు ఆఫీస్ బిల్డింగ్, కవర్ షెడ్, మార్కెట్ కమిటీ వెనుక భాగం ప్రహరీ గోడ నిర్మాణం, పశు వైద్య శిబిరం ఏర్పాటు, కార్యాలయనికి డేటా ఎంట్రీ ఆపరేటర్, అదనపు సెక్యూరిటీ గార్డ్ పోస్ట్, విజ్ఞాన యాత్ర, లపై డైరెక్టర్ల సమక్షంలో తీర్మానించారు ఇట్టి తీర్మానాన్ని తెలంగాణ ప్రభుత్వ హైదరాబాద్ డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ ఆమోదం కొరకు పంపించామన్నారు అని తెలిపారు. మార్కెట్ కమిటీ . ఈ సమావేశంలో వైస్ చైర్మన్ సబ్బని రాయమల్లు, తో పాటు డైరెక్టర్లు పాల్గొన్నారు.

## గుంపుల లో వాహనాల తనిఖీ చేసిన ఎస్సై రమేష్

ఓదెల ప్రభాత వార్త:



ఓదెల మండలం లోని గుంపుల గ్రామంలో గురువారం పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించినారు, ధ్రువీకరణ పత్రాలు డ్రైవింగ్ లైసెన్స్ , ఇన్సూరెన్స్, నెంబర్ ప్లేట్ నిబంధనల ప్రకారం లేని, వాహనాల పై కేసులు నమోదు చేస్తామని అదేవిధంగా రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానాలు విధిస్తు న్నామన్నారు అలాగే మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాల నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం చేసే వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోబడతాయని ఎస్సై రమేష్ తెలిపారు ఎస్ఐ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన నియామకం

ధర్మపురి ప్రభాతవాస్టేట్ టీచర్స్ యూనియన్ ధర్మపురి మండల శాఖ నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకోగా అధ్యక్షురాలిగా సాయి దివ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా పతంగి మహేష్, ఉపాధ్యక్షులుగా బొమ్మెల్ల ప్రీతి, పత్రి ఆంజనేయులు, ఆర్థిక కార్యదర్శిగా గంగరాజం , జిల్లా కౌన్సిలర్లుగా శీలం నర్సయ్య సంగి శంకర్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు స్టేట్ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మచ్చ శంకర్ తెలిపారు.

## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులు

జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాత వార్త:



హుజురాబాద్ పట్టణంలోని పలువురు బిఆర్ఎస్ నాయకులను గురువారం తెల్లవారు జామున పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఏసిబి అధికారులు కేటీఆర్ ను విచారిస్తున్న నేపథ్యంలో పోలీసులు ముందస్తుగా హుజురాబాద్ ప్రాంతానికి చెందిన టిఆర్ఎస్ నాయకులను వారి గృహాల నుండి పట్టుకొని వచ్చి పోలీస్ స్టేషన్ లో ఉంచారు. సాయంత్రం సొంత పూచికత్తుపై విడుదల చేశారు.

## ఇసుక డంపులు సీజ్

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

మండలం లోని ఆత్మనగర్ గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా నిల్వ చేసిన ఇసుక డంపులు గురువారం సీజ్ చేసినట్లు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఉమేష్ తెలిపారు. సుమారు 50 ట్రాక్టర్ ట్రిప్పులు ఇసుక ఉంటుందని, ఉన్నతాధికారుల ఆదేశానుసారం ఇట్టి ఇసుక ను తదుపరి వేలం వేయబడుతుందని అన్నారు.

## స్కావెంజర్ల వేతనాలు విడుదల చేయాలి

ప్రభాతవార్త ఎలిగేడు:

ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ కార్మికులుగా పనిచేస్తున్న స్కావెంజర్లుకు ఆరు నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జిల్లా అధ్యక్షుడు కవ్వంపల్లి నారాయణ అన్నారు గురువారం ఎలిగేడులో విలేకరులతో మాట్లాడుతూ గత నెలలో జిల్లా విద్యాధికారికి వినతి పత్రం అందజేసిన ప్రయోజనం లేదన్నారు చాలీచాలని వేతనాలతో కుటుంబ పోషణ గడుపుకుంటున్న వీరికి వెంటనే వేతనాలు అందించేలా చూడాలన్నారు

## ఎల్ ఓ సి మంజూరు

చందుర్తి జనవరి 9 ప్రభాతవార్త:

చంధుర్తి మండలం జోగాపూర్ గ్రామానికి చెందిన జి.రుచిత కు అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ ప్రభుత్వం నుండి 2 లక్ష 50 వేల రూపాయలు ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు, ఎల్‌ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యులు ప్రభుత్వ విప్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన నియామకం

ధర్మపురి ప్రభాతవార్త:



స్టేట్ టీచర్స్ యూనియన్ ధర్మపురి మండల శాఖ నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకోగా అధ్యక్షురాలిగా సాయి దివ్య ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా పతంగి మహేష్, ఉపాధ్యక్షులుగా బొమ్మెల్ల ప్రీతి, పత్రి ఆంజనేయులు, ఆర్థిక కార్యదర్శిగా గంగరాజం , జిల్లా కౌన్సిలర్లుగా శీలం నర్సయ్య సంగి శంకర్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు స్టేట్ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మచ్చ శంకర్ తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందిస్తున్నాం

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



ప్రభుత్వ విద్యా సంస్థల్లో కార్పొరేట్ స్థాయి శిక్షణ తరగతులు ప్రారంభించామని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ వెల్లడించారు. రాష్ట్రంలోనే ప్రప్రథమంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని రుద్రంగి, చందుర్తి, వేములవాడ రూరల్ మండలంలోని మర్రిపల్లి కెజిబివిల్లో విద్యార్థినులకు ఐఐటి, జేఈఈ,నీట్ ఆన్లైన్ ఎడ్యుకేషన్ ను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కలిసి గురువారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా రాజన్న సిరిసిల్ల జిల్లా లోని 13 కెజిబివి లలో అమలు చేస్తున్నామని వెల్లడించారు. ఐఐటి, జేఈఈ,నీట్,యూజి ఫౌండేషన్ కోర్సులను ఆన్లైన్ కోచింగ్ , లైవ్ క్లాసెస్ చెప్పి, విద్యార్థులకు ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవడానికి అవకాశం, వారంతరాల్లో టెస్టులు నిర్వహిస్తారని వివరించారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కేజీబీవి లలో ఆన్లైన్ క్లాసులు ప్రారంభించడం అభినందనీయమని కొనియాడారు. డిల్లీ, హైద్రాబాద్, రాజస్థాన్, కోట లలో ఇచ్చే కోచింగ్ అన్ అకాడమీ సౌజన్యంతో ముందుకు పోతున్నారనీ తెలిపారు. కోచింగ్ సద్వినియోగం చేసుకొని ఐఐటి, జేఈఈనీట్ లలో సీట్లు సాధించాలనీ ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు చెప్పేది వింటూ తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముందుకు పోవాలని ప్రభుత్వం నాణ్యమైన ఉపాధ్యాయులతో విద్యా బోధన చేస్తుందని తెలిపారు. విద్యా రంగానికి పెద్ద పీట వేస్తూ డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలను చేపట్టినని తెలిపారు. శిక్షణ తరగతులు విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. 10వ తరగతిలో 10/10 జి.పి.ఎ సాధిస్తే స్వయానా వచ్చి సన్మానం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, రుద్రంగి, వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు చేలకల తిరుపతి, రోండి రాజు, వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, ఆయా పాఠశాలల ప్రిన్సిపల్ లో, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## చైనా మాంజాపై ప్రజలకు అవగాహన కల్పించాలని వినతి

మెట్‌పల్లి, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలో చైనా మాంజా వలన గత సంవత్సరం జరిగిన కొన్ని సంఘటనల్లో ప్రాణ నష్టం జరిగిందని, దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు అవగాహన కల్పించాలని కోరుతూ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో గురువారం వినతిపత్రం అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు సంక్రాంతి సెలవులు ప్రకటించిన నేపథ్యంలో ఇంటికి వెళ్లే విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు చైనా మంజ పై పేరెంట్స్ మీటింగులో అవగాహన కల్పించాలని, మాంజాతో జరిగే చెడు పరిమాణాలను వారికి వివరించాలని కోరారు. అలాగే ఎంఈఓ ఏం.చంద్రశేఖర్ కు వినతిపత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురుకుల రాష్ట్ర కమిటీ మెంబర్ గోరుమంతుల సురేందర్, మోర్తాటి శ్రీనివాస్, వెలుగు సదానందం, పుల్ల జగన్ గౌడ్, బొండ్ల రమేష్, డాకూరి వెంకటేష్, బోల్లి సాగర్, గురుకుల విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలని తనిఖీ చేసిన నోడల్ అధికారి

మల్లాపూర్,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను గురువారం జగిత్యాల జిల్లా ఇంటర్ విద్య నోడల్ అధికారి బొప్పరాతి నారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థులు చెడు అలవాట్లకు అలాగే మత్తు పదార్థాలకు బానిస కావద్దని వారి ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని చెప్పారు. అదేవిధంగా విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించే విధంగా ఎక్కువగా శ్రమపడి వాటి ఫలితాలను సాధించి మీ తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. అలాగే రాబోయే వార్షిక పరీక్షలకు అందరూ సన్నద్ధమై ఉండాలని ఇష్టపడి ,కష్టపడాలని మంచి ఫలితాలు సాధించాలని కోరారు. సమయాన్ని ఏమాత్రం వృధా చేయకుండా ప్రతి నిమిషం సద్వినియోగపరుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## సంఘ భవనానికి ప్రొసీడింగ్ అందచేత

మెట్‌పల్లి, ప్రభాతవార్త :



ఎంపీ ధర్మపురి అరవింద్ సహకారంతో ఎంపీ నిధుల నుండి పట్టణంలోని పెద్దమ్మ ఆలయం వద్ద గల ముదిరాజ్ సంఘ భవనానికి రూ. మూడు లక్షల యాభై వేల రూపాయలు నిధులు మంజూరు కాగా.. గురువారం సంఘ భవనం వద్ద బిజెపి పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్ ,ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ అధ్యక్షుడు నేమూరి బాలకృష్ణ కు మంజూరు పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎంపీ ధర్మపురి అరవింద్ అత్యధికంగా కమ్యూనిటీ హాళ్ళకు నిధులు మంజూరు చేశారని అదే విధంగా ఈ సంఘ భవనానికి మంజూరు చేయడం జరిగిందని మెట్పల్లి పట్టణంలో మరిన్ని సంఘ భవనాలకు నిధులు మంజురయ్యాయని, త్వరలో వాటికి కూడా ప్రొసీడింగ్ పత్రాలను అందిస్తామని అన్నారు. పెద్దమ్మ ఆలయ వద్ద గల ముదిరాజ్ సంఘ భవనానికి నిధులు మంజూరు చేసిన ఎంపి అరవింద్ కు, పట్టణ నాయకులకు సంఘ అధ్యక్ష కార్యవర్గం కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్ ,సంఘ అధ్యక్షులు నేమూరి బాలకృష్ణ, ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి వడ్డేపల్లి శ్రీనివాస్, కౌన్సిలర్ చెట్లపల్లి మీనా ,యాదగిరి బాబు ,ఉరుమట్ల చరణ్, నరేందర్ ,ఆడెపు చిన్న గంగారం ,తోకల వెంకటేశు, రాజేందర్, తోకల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు .

## స్టోర్ రూమ్‌గా పబ్లిక్ టాయిలెట్స్ ..?

మెట్‌పల్లి, ప్రభాతవార్త:




మెటుపల్లి మున్సిపల్ పరిధిలో కొత్త బస్టాండ్ వద్ద జాతీయ రహదారిపై గల మోడరన్ పబ్లిక్ టాయిలెట్స్ ను కాంట్రాక్టర్ వీధి వ్యాపారికి ఖిస్టోర్ రూమ్ఖి గా అద్దెకు ఇవ్వడమేంటని ప్రజలు విస్తుపోతున్నారు. వివరాల్లోకి వెళితే.. ఈ టాయిలెట్స్ ముందే వ్యాపారం కొనసాగించి, తదుపరి సాయంత్రం వ్యాపార సామగ్రి మొత్తం ఈ టాయిలెట్ గది లో ఆ వ్యాపారి బద్రపరుస్తారు. దీనికి గాను టాయిలెట్ నిర్వాహకులకు సదరు చిరు వ్యాపారి అద్దె చెల్లిస్తాడాని వినికిడి. ఇలా పబ్లిక్ టాయిలెట్స్ ను కాంట్రాక్టర్ నిరూపయోగపరుస్తున్నా .. మున్సిపల్ అధికారులు మాత్రం నిద్ర మత్తులో ఉన్నారనడానికి నిదర్శనం పై చిత్రం. ఈ విషయమై వివరణ కొరడానికి మున్సిపల్ కమిషనర్ మోహన్ ను పోన్ లో సంప్రదించగా.. పోన్ ఎత్తలేదు. ఏది ఏమైనా.. అద్దెకు ఇచ్చినా, ఇవ్వకపోయినా రాత్రి వేళల్లో టాయిలెట్ రూమ్ లో సామగ్రి నింపితే వాడుకునేది ఎలా అని ప్రశ్నిస్తున్నారు.

# మెట్‌పల్లి వార్త



## రైతులు పసుపు పంటను ఆరబెట్టి తీసుకురావాలి

మల్లాపూర్, ప్రభాతవార్త:



రైతులు పసుపు పంటను ఆరబెట్టి తీసుకురావాలని నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్వ గంగారెడ్డి, కార్యదర్శి అపర్ణ ఆదేశాల మేరకు గురువారం మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు మల్లాపూర్ మండలం గుండంపెల్లి ఆయా గ్రామాలలో నిజాంబాద్ మార్కెట్ సిబ్బంది గ్రామాల్లో పర్యటన చేసి రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం మల్లాపూర్ మండల కేంద్రంలోని అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు కరపత్రాలు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పసుపును మంచిగా ఉడికించి సుఖ చేసుకుని మార్కెట్ కు తెచ్చి మంచి ధరలు మంచి ధరను పొందాలన్నారు. పచ్చి పసుపును అమ్ముకొని నష్టపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సూపర్వైజర్ కె వెంకట్, ముజాహిద్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ యూటీఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

మల్లాపూర్,ప్రభాతవార్త:



టి ఏస్ యూ టీఫ్ క్యాలెండరు ఆవిష్కరణ మండల విద్యాధికారి కేతిరి దామోదర్ రెడ్డి రాఘవపేట కాంప్లెక్స్ పాఠశాలలో గురు ఆవిష్కరణ చేశారు. కార్యక్రమం లో భాగంగా అయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి పేద విద్యార్థులకు విద్య ఫలాలు అందేలా చేయాలన్నారు. మండలాన్ని విద్యలో జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. మండలంలో విద్యార్థులందరికి నాణ్యమైన విద్య అందించే భాద్యత ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులపై ఉన్నదన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బబ్బురి రాజేందర్ , ఉత్కామ్ నిరంజన్ గౌడ్,ఉపాధ్యక్షులు జరుపుల సుధాకర్,కోశాధికారి సిరిగాని గణేష్ ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ వేముల శ్రీనివాస్, రాజమల్లేష్, ఉదయ్ కుమార్, రాజా శేఖర్ బాద్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుడి అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

మెట్‌పల్లి, ప్రభాతావార్త:



పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో పని చేస్తున్న కార్మికుడు మారంపల్లి రాజం గురువారం మృతి చెందగా.. అంత్యక్రియల కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ రణవేణి సుజాత రూ. పదివేలు ఆర్థిక సహాయం వారి కుటుంబానికి అందచేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర్ రావు, 3వ వార్డు కౌన్సిలర్ బర్ల మధులత రమేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ , సానిటరీ జవాన్ ముజీబ్, నిజాం, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉస్మాన్, మున్సిపల్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

## టాపర్స్ కు సన్మానం..

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




సంక్రాంతి పండు గఆచారాల సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమని, పండుగ పల్లె శోభను పెంపొందిస్తుందని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి గారు స్థానిక మల్యాల లోని అల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాలలో, కృష్ణానగర్ లోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో మరియు శివ వీధిలోని అల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాలలో వేడుకగా మరియు అట్టహాసంగా ఏర్పాటు చేసినటువంటి ముందస్తు సంక్రాంతి సంబరాలకు టాపర్స్ సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రారంభించడానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి శ్రీ గోదాదేవి చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి పూజ కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ పల్లె శోభను తలపిస్తుందని మరియు ఈ పండగ ద్వారా సకల శుభాలు జరుగుతాయని తెలుపుతూ ఈ పండుగకు భారతదేశంలో చాలా విశిష్టత ఉన్నదని మన దేశంలోనే కాకుండా దేశ విదేశాల్లో సైతం ఈ పండుగను చాలా వేడుకగా కుటుంబ సభ్యుల ఆనంద ఉత్సవాల మధ్య గొప్పగా జరుపుకుంటారని చెప్పారు. ఈ పండుగను మన తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ లో నాలుగు రోజుల పాటు చాలా గొప్పగా నిర్వహించుకుంటారని మొదటగా భోగి పండుగతో ప్రారంభమై రెండో రోజు మకర సంక్రాంతి మరియు మూడవరోజు కనుమ పండుగతో కార్యక్రమాలను పరిపూర్ణంగా నిర్వహించుకుంటారని చెప్పారు. భోగ భాగ్యాలు కలగడానికి భోగి పండుగను, సకల శుభాలు పొందడానికి సంక్రాంతిని, సౌభాగ్యం కలగడానికి కనుమ పండుగను చాలా ఆచార సాంప్రదాయ బద్ధంగా నిర్వహించడం గొప్ప ఆనందంగా భావిస్తారని నేటికి తరగని ఉత్సాహంతో ఈ గొప్ప సాంప్రదాయాన్ని పాటించడం మన భారత దేశ ఔన్నత్యానికి ఒక గొప్ప ప్రతీక కానీ చెప్పాడు కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ప్రదేశించినటువంటి సంక్రాంతి వచ్చిందే తుమ్మెద... సంక్రాంతి వచ్చిందే తుమ్మెద వృత్య ప్రదర్శన చాలా ఆకర్షింపచేసింది పాఠశాల ప్రాంగణాన్ని పల్లె వాతావరణం తలపించే విధంగా చక్కగాఅలంకరించారు. కార్యక్రమంలో భాగంగా ఇటీవల కాలంలో నిర్వహింపబడినటువంటి అల్ఫోర్స్ మ్యాథ్ ఒలంపియాడ్ టెస్ట్ జగిత్యాల విభాగం టాపర్స్కు బహుమతులను ప్రధానం చేసే అభినందనలు తెలిపారు. శ్రీనివాస రామానుజన్ గారు భారతదేశానికి మరియు గణిత శాస్త్ర అభివృద్ధికి కృషిచేసి చరగని ముద్ర వేసుకున్నారని మరియు వారు చేసిన సేవలు చారిత్రాత్మకమైనవని కొనియాడారు ప్రతి విద్యార్థి రామానుజన్ వలె శ్రమపడి అద్భుతాలను సృష్టించాలని కోరారు కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, అమాట్ టాపర్స్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ డ్రైవింగ్ చేయాలి

-డీటీఓ శ్రీనివాస్

-సూర్య గ్లోబల్ పాఠశాలలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :

జగిత్యాల జిల్లా కేంద్రం లోని సూర్య గ్లోబల్ పాఠశాలలో జాతీయ భద్రతా మాసోత్సవాలు గురువారం నిర్వహించారు. ఇందులో భాగంగా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ మాట్లడుతూ జిబ్రాక్రాసింగ్ భద్రత, ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు భద్రతా నియామాలు, ప్రాంతీయ చిత్రాలు చిన్నారులు చాలా బాగా చిత్రీకరించి, అవగాహన కల్పించడం ఆనందదాయకమన్నారు. అదేవిధంగా ట్రాఫిక్ శీ.ı . మల్లేష్ మాట్లడుతూ హెల్మెట్ ధరించడం గురించి మరియు సీట్ బెల్ట్ పెట్టుకోవడం , మద్యం త్రాగి బండి నడపడం వలన జరిగే ప్రమాదాలను గురించి తెలుపుతూ, ట్రాఫిక్ నియామాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించగలమని అన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని, అతివేగం అనర్థదాయకమని, మద్యం తాగి వాహనం నడపవద్దని చెప్పారు. ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని హెచ్చరించారు. హెల్మెట్ ధరించిన వాహనదారులకు పూలు అందించి అభినందించారు. పాఠశాల డ్రైవర్ లకు హెల్మెట్ లను బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో చిత్రాలను ప్రదర్శించిన చిన్నారులను మరియు అధ్యాపక బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ రావు, డైరక్టర్స్ హరిచరణ్ రావు, మోనికరావు, రజిత , అసిస్టెంట్ వెహికల్ ఇన్స్పెక్టర్లు రామారావు, ప్రమీల, అభిలాష్, రియాజ్, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## తిరుపతి కుటుంబానికి తోటి కార్యదర్శులు ఆర్థిక చేయూత

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన రాస మల్ల తిరుపతి గొల్లపల్లి బీబీ రాజు పల్లి గ్రామపంచాయతీ కార్యదర్శిగా పనిచేసి ఇటీవల అనారోగ్య కారణంతో మృతి చెందడం జరిగింది తిరుపతి కుటుంబానికి జిల్లా కార్యదర్శులు చేయూతనిచ్చారు గురువారం రోజున అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి డీపీవో మధుసూదన్ టీపీఎస్ఎఫ్ కమిటీ సభ్యులు తిరుపతి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.62,500 ఆర్థిక సహాయాన్ని అందజేశారు

## ఆర్థిక సహాయం అందజేసిన విశ్వహిందూ పరిషత్ భజరంగ్ దళ్ సభ్యులు

ప్రభాతవార్త బీర్పూర్:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని విశ్వహిందూ పరిషత్ భజరంగ్ దళ్ సభ్యులు ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. కండ్లపల్లి గ్రామానికి చెందిన తెరి రాజన్న నెల రోజుల క్రితం చనిపోవడంతో వారి కుటుంబం ఆర్థిక పరిస్థితులలో ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ సభ్యులు అంతా కలిసి వారి కుటుంబానికి అండగా నిలబడటం కోసం తొమ్మిది వేల రూపాయలు, శ్రీకృష్ణ ఫౌండేషన్ తరపున అజయ్ 5 వేల రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సందర్భంగా విశ్వహింద పరిషత్ బజరంగ్దళ్ సభ్యులు మాట్లాడుతూ కష్టాల్లో ఉన్నవారికి ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడానికి బజరంగ్ దళ్ , విశ్వహిందూ పరిషత్ తరఫున ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని అది భగవంతుడు తమకు ప్రసాదించిన గొప్ప కార్యమని ధర్మరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని సాటివారి కష్టాన్ని చూసి చలించి తమకు తోచిన సహాయం చేసినప్పుడే మానవ జీవితానికి ఒక అర్థం ఉంటుందని ధర్మాన్ని కాపాడుతూ సాటివారికి సహాయపడుతూ సంతోషకరమైన జీవితాన్ని అందరూ గడపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులు బండారి రవి, ఉపాధ్యక్షులు ఘర్శకుర్తి రమేష్ , భజరంగ్దళ్ మండల అధ్యక్షులు కంది భీమన్న,శ్రీకృష్ణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఒగుల అజయ్, శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ప్రధాన అర్చకులు వోద్దిపర్తి మధు కుమార్ ఆచార్యులు, బిజెపి బీర్పూర్ మండల అధ్యక్షులు ఆడెపు నర్సయ్య, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు బిజెపి సీనియర్ నాయకులు కోట కిషన్, పర్వతం శ్రీనివాస్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కార్యాలయంపై దాడిని ఖండించిన బిజెపి మండల అధ్యక్షుడు అశోక్ రెడ్డి

కమలాపూర్, ప్రభాత వార్త:

బీజేపీ రాష్ట్ర కార్యాలయం శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ భవన్ పై, కార్యకర్తలపై జరిగిన దాడిని కమలాపూర్ మండల అధ్యక్షుడు కట్కూరి అశోక్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఈ దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. కాంగ్రెస్ గుండాల దాడిని తీవ్రంగా ఖండించారు. ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం అన్నారు. ఓ నలుగురు చిల్లర గాళ్ళని బిజెపి పార్టీ ఆఫీసు మీదికి పంపి పైశాచిక ఆనందం పొందుతున్నారు. తన ప్రభుత్వ వైఫల్యాల నుంచి దృష్టి మరల్చేందుకు రేవంత్ రెడ్డి చౌకబారు రాజకీయాలకు పాల్పడుతున్నారని, నెరవేర్చని వాగ్దానాలపై దృష్టి మరల్చేందుకు ప్రయత్నిస్తున్నారని రెడ్డి ఆరోపించారు. తన ప్రభుత్వ పనితీరు, రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించకుండా ఉండేందుకు సీఎం ఇటువంటి వ్యూహాలను ప్రయోగిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. సీఎం, ఆయన ప్రభుత్వ వైఫల్యాలు, మోసాలకు తెలంగాణ ప్రజలు త్వరలోనే గుణపాఠం చెబుతారని అశోక్ రెడ్డి హెచ్చరించారు. ఇలాంటి దాడులు జరిగినా రాష్ట్రంలో బీజేపీ మరింత బలంగా, ప్రజాదరణ పొందుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# జగిత్యాల వార్త



## దొరికిన మొబైల్ ఫోన్ పోలీసులకు అప్పగించిన విద్యార్థులు

-అభినందించిన ఎస్ఐ సందీప్

కొడిమ్యాల, ప్రభాతవార్త:




కొడిమ్యాల మండలం కేంద్రంలో గల ఇండో ఇంగ్లీష్ టెక్నో స్కూల్ విద్యార్థులు గ్లాడ్సన్ తండ్రి ప్రశాంత్ కుమార్ తొమ్మిదవ తరగతి మరియు ఎండీ. సమీ తండ్రి సల్మాన్, ఎనిమిదవ తరగతి ఇద్దరు విద్యార్థులు తమకు 9వ తేదీ గురువారం రోజున కొడిమ్యాల బస్టాండ్ నందు ఒక ఇన్ఫినిక్స్ కంపెనీ బ్లూ కలర్ స్మార్ట్ఫోన్ లభించగా వారిద్దరూ అట్టి మొబైల్ ను కొడిమ్యాల ఎస్సై సందీప్ కు అప్పగించారు. కొడిమ్యాల ఎస్ఐ వారిద్దరిని అభినందించి ఇకపై కూడా ఇలాంటి మంచి పనులు చేయాలని మిగతా ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని సూచించారు.

## విశ్వహిందూ పరిషత్‌కు శ్రీకృష్ణ ఫౌండేషన్ భారీ విరాళం

ప్రభాతవార్త బీర్పూర్:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తుంగూరు గ్రామానికి చెందిన యువకుడు సామాజిక సేవకులు శ్రీకృష్ణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఒగుల అజయ్ బుధవారం రోజున విశ్వహిందూ పరిషత్ కు ధర్మ రక్ష నిధి కోసం 51, వేలు, ముక్కోటి ఏకాదశి సందర్భంగా బీర్పూర్ శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారి అలంకరణకు 35 వేల విరాళం అందించారు. ఈ సందర్భంగా అజయ్ మట్లాడుతూ ధర్మ రక్షణకు తన వంతుగా భాగస్వామ్యం అవడం చాలా సంతోషంగా ఉందని హిందువుగా పుట్టినందుకు చాలా గర్విస్తున్నాను ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా ధర్మరక్షణకు ఎంతో కొంత సహాయం అందిస్తూ సహకరించాలని ధర్మాన్ని రక్షించినప్పుడే అందరం ఆనందంగా ఉంటామని ధర్మ రక్షణ కంటే గొప్ప కార్యం మరేది లేదని , విశ్వహిందూ పరిషత్ ద్వారా ధర్మరక్షణకు ఎంతోమంది కృషి చేస్తున్నారని అటువంటి విశ్వహిందూ పరిషత్ ధర్మ రక్ష నిధి కోసం విరాళం అందించడం , దేవస్థానం అలంకరణ కోసం విరాళం అందించడం ఆ దేవుడు కనిపించిన సౌభాగ్యం అని పూర్వజన్మ సుకృతం అని భగవంతుడు తనకు ఇచ్చిన గొప్ప బాధ్యతగా భావిస్తున్నానని జగమంత కృష్ణమయమని కృష్ణం వందే జగద్గురుం ధర్మో రక్షతి రక్షితః ధర్మాన్ని రక్షిస్తే ఆ ధర్మమే మనల్ని రక్షిస్తాదని అటువంటి ధర్మరక్షణకు ప్రతి ఒక్కరూ కంకణం కట్టుకొని పాటుపడాలని తెలియజేశారు.

## వరి పంట పొలాల పై రైతులకు సూచనలు

కొడిమ్యాల, ప్రభాతవార్త:

కొడిమ్యాల మండల పరిధిలోని కోనాపూర్ గ్రామంలో మండల వ్యవసాయ అధికారిని పి.జ్యోతి వరి పొలాలను సందర్శించారు. ప్రస్తుత పరిస్థితులలో చలి తీవ్రత ఎక్కువగా ఉండడం వలన వరిలో జింక్ లోపం ఎక్కువగా ఉందని జింక్ లోప నివారణకు గాను జింక్ సల్ఫేట్ 400గ్రా ఒక ఎకరాకు పిచికారి చేసుకోవాలని సూచించారు. అదే విధంగా వరిలో కాండం తొలుచు పురుగు ముందస్తు నివారణ చర్యల్లో భాగంగా కార్బోఫ్యూరాన్ 3జి 10కేజీలు లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4జి ఒక ఎకరానికి 4కేజీలు వేసుకోవాలని సూచించారు. అనంతరం తిర్మలాపూర్ గ్రామంలోని ఆయిల్ పామ్ తోటను సందర్శించి మార్కెట్ లో ఆయిల్ పామ్ పంటకి మంచి డిమాండ్ ఉన్నదని ప్రత్యామ్నాయ పంటలలో భాగంగా ఆయిల్ పామ్ పంట వైపు రైతులు మొగ్గు చూపాలని కోరారు. ఈ సందర్శనలో వ్యవసాయ విస్తరణ అధికారి గ్రీష్మ, రైతులు పాల్గొన్నారు.



# క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి...పోలీసు సేవలపై ప్రజా అభిప్రాయం తెలపండి

– రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.

క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి... పోలీసు సేవలపై ప్రజా అభిప్రాయం తెలపాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. గురువారం రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ కమిషనరేట్ పోలీసు అధికారులతో ఆన్లైన్ జూమ్ మీటింగ్ ద్వారా సమావేశం నిర్వహించారు. అనంతరం కమిషనరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో క్యూఆర్ కోడ్‌కు సంబంధించిన పోస్టర్‌లను ఆవిష్కరించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో 5కంటే తక్కువ కాకుండా ఏర్పాటు చేయాలని, ప్రతి పోస్టర్ ఎ3 సైజులో ఉండాలని,పోలీస్ స్టేషన్ గేట్‌లోకి ప్రవేశించిన వెంటనే ప్రతి పౌరుడికి కనిపించేలా పోలీస్ స్టేషన్ వెలుపల ఒక పోస్టర్ ఏర్పాటు చేయాలని, క్యూఆర్ కో పోస్టర్లు పాడవకుండా, చిరిగిన, వెలిసిపోయిన, దెబ్బతిన్న చోట వెంటనే కొత్తది ఏర్పాటు చేసే బాధ్యత ఎస్‌హెచ్‌ఓ వహించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ తనిఖీ చేసే అధికారులు సిటిజన్ ఫీడ్ బ్యాక్ పోస్టర్లు కనిపించేలా, తగిన సంఖ్యలో అందుబాటులో ఉండేలా చూడాలని, ప్రజలకు సులభంగా కనిపించే, సౌకర్యవంతమైన ప్రదేశాలలో, ప్రధాన కూడళ్ల వద్ద, జన సమీకరణ ఉండే ప్రాంతాల్లో క్యూఆర్ కోడ్ పోస్టర్లు ఏర్పాటు చేయాలని, ప్రజలు, ఫిర్యాదుదారులు, బాధితులు తమ అభిప్రాయాన్ని క్యూఆర్ కోడ్ ద్వారా సమర్పించే విధానంను సోషల్ మీడియా వేదికల ద్వారా తెలియజేయం కోసం డిసిపి, ఎసిపి, సర్కిల్, ప్రతి పోలీస్ స్టేషన్ వెబ్‌సైట్‌లు, ఫేస్ బుక్ పేజీలు, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్ పేజీలలో క్యూఆర్ కోడ్, దాని డైరెక్ట్ లింక్‌తో అప్‌డేట్‌లను అప్లోడ్ చేయాలనని సూచించారు. పోలీసుల గురించి ప్రజల నుంచి వారి అభిప్రాయాలను సేకరించడం కోసం క్యూఆర్ కోడ్ సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ క్యూఆర్ కోడ్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సిపి తెలిపారు. ఈ జూమ్ మీటింగ్‌లో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్ర రావు, కమిషనరేట్ పరిధిలోని ఎసిపిలు, ఇన్‌స్పెక్టర్లు, సిఐలు, ఎఆర్ ఎసిపిలు ప్రతాప్, సుందర్, సిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ సతీష్, వివిధ వింగ్స్ ఇన్‌స్పెక్టర్లు రవిందర్, చంద్రశేఖర్ గౌడ్, కృష్ణ, శ్రీధర్, ఐటి అండ్ కమ్యూనికేషన్ ఇన్‌స్పెక్టర్ రాంప్రసాద్, ఆర్ఐ దామోదర్, సిసి హరీష్, ఐటికోర్ రాము తదితరులున్నారు.

కోరుట్ల వార్త



## విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి సుహాసిని అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ బాలుర, బాలికల కళాశాలలో సుహాసిని గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి శాతవాహన విశ్వ విద్యాలయం వరకు అన్ని విశ్వవిద్యాలయాలు ఎన్నో రకాల సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నా యన్నారు. కళాశాలలు, పాఠశాలల్లో కనీస సౌకర్యాలు, ప్రయోగశాలలు, వసతులు, భవనాలు లేక విద్యా ర్థులు, అధ్యాపకులు నానా అవస్థలు పడుతున్నారని తెలిపారు. సీపీఎస్ రద్దుకు అసెంబ్లీ వేది కగా పోరాటం చేసి సాధించి తీరుతానన్నారు. పెండింగ్లో ఉన్న కారుణ్య నియామకాలను త్వరగా ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ బాలికల, బాలుర కళాశాల ప్రిన్సిపాల్, ఉపన్యాసకులు తదితరులు పాల్గొన్నారు

## ఎంపీ ప్రియాంక గాంధీకి క్షమాపణ చెప్పాలి

భీమారం, ప్రభాతవార్త:

కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ పై వివాదస్పద వ్యాఖ్యలు చేసిన మాజీ ఎంపీ బిజెపి నాయకుడు రమేష్ బిధుడి వెంటనే క్షమాపణ చెప్పాలని ఉమ్మడి మేడిపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉమ్మడి రవి అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత నియోజకవర్గంలోని అన్ని రహదాలను ప్రియాంక గాంధీ లాగా తీర్చిదిద్దామని బీజేపీ నేత వ్యాఖ్యానించడం సిగ్గుచేటన్నారు. మాజీ ఎంపీ రమేష్ బీదుడీ చేసిన వ్యాకలను వెంటనే ఉపసహరించుకోవాలని బహిరంగంగానే ప్రియాంక గాంధీని క్షమాపణలు కోరాలని ఆయన డిమాండ్ చేశారు. బిజెపి నాయకులకు మహిళలను కించపరచడం అలవాటుగా మారిందని రమేష్ భీదుడి చేసిన వ్యాఖ్యాలను ఖండిస్తున్నానని అన్నారు. బిజెపి నేత చేసిన వ్యాఖ్యలను వెనుకకు తీసుకుని వెంటనే క్షమాపణ చెప్పకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు.

## డ్రైవింగ్ లర్నింగ్ లైసెన్స్ పంపిణీ

బోయినిపల్లి, ప్రభాత వార్త:

జిల్లా సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశానుసారం బోయినిపల్లి మండలంలోని డ్రైవింగ్ లైసెన్స్ లేని వారి వివరాలు సేకరించి సిరిసిల్ల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ద్వారా సంబంధిత 32 మంది వ్యక్తులకు లర్నింగ్ లైసెన్స్ ఇప్పించడం జరిగిందని ఎస్సై

## వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని విద్యారణ్య ఆవాస విద్యాలయంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. అదే విధంగా విద్యార్థులు చేసిన ముగ్గులు ఎంతో ఆకర్షణీయంగా నిలిచాయి. వాటిలో సెలెక్ట్ చేసి ఫస్ట్, సెకండ్, థర్డ్, ఫోర్త్ కన్సిలేషన్ ప్రైస్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ అధ్యక్షులు స్వామిశెట్టి అఖిలాండం, కార్యదర్శి నూక సంధ్యారాణి, ట్రెజరర్ దోమకుంట జ్యోతి, మాజీ ప్రెసిడెంట్ మద్ది లావణ్య, వాసవి వనిత క్లబ్ కార్యవర్గ సభ్యులు మాతృమండలి సభ్యులు ముక్క జయంతి, చిదురాల జ్యోతి, గుడిపాటి పద్మ, పాఠశాల ప్రధాన ఆచార్యులు, ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కొడిమ్యాల, ప్రభాతవార్త:

కొడిమ్యాల మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి ప్రవేశాలకు 202526 విద్యా సంవత్సరంనకు గాను దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ బి లావణ్య తెలిపారు. అదేవిధంగా 7వ, 8వ, 9వ, 10వ తరగతులలో మిగిలిన సీట్లకు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఆరవ తరగతిలో చేరవచ్చని విద్యార్థుల ఆధార్ కార్డు, ఫోటో, స్టడీ సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ నెలలో ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని మరిన్ని వివరాలకు కొడిమ్యాల మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో సంప్రదించగలరని కోరారు.

## మృతిచెందిన భక్తులకు భారత్ సురక్ష సమితి ఘన నివాళులు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

తిరుపతి వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల తొక్కిసలాటలో మృతిచెందిన భక్తులకు భారత్ సురక్ష సమితి సభ్యులు గురువారం ఘన నివాళులు అర్పించారు.సమితి ఆధ్వర్యంలో మృతులకు కొవ్వొత్తులతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఆధ్యాత్మిక కేంద్రాల వద్దకు వెళ్ళినప్పుడు భక్తులు ఆధ్యాత్మిక వాతావరణంలో క్రమశిక్షణగా ఉండి స్వామివారిని దర్శించుకోవాలని, ఆధ్యాత్మిక ప్రదేశాల్లో తొందరపాటు పనికిరాదని ఇలాంటి అపశృతులు దొర్లకుండా భక్తులు సైతం ఎవరికి వారు క్రమశిక్షణతో మెదలాలని అదేవిధంగా ఇలాంటి అపశృతులు పునరావృతం కాకుండా అధికారులు ఏర్పాట్లు చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ తిరుమ రాజు , పుప్పాల సత్యనారాయన, అక్కినపెల్లి కాశీనాథ , వేముల పోచమల్లు, నరేందులా శ్రీనివాస్,చిట్ల గంగాధర్, రామచంద్రం, బండారి మల్లికార్జున్, గాధను భూమయ్య, బండి సత్యనారాయన, తుణికి అంజన్న, ఎడమల వెంకట్ రెడ్డి, కొత్తకొండ భలన్నా, వేముల దేవరజం, వడ్లకొండ రాజేందర్, మహేష్, రాపర్తి రవి, విఠల్ , బొగ్గా దెవన్న తదితరులు పాల్గొన్నారు.

## శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిని కలిసిన మాజీ మంత్రి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



హైదరాబాద్‌లోని సెక్రెటేరియట్‌లో గురువారం శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యుల శ్రీధర్ బాబును మాజీ మంత్రులు జి.రాజేశం గౌడ సుద్దాల దేవయ్య నేరెళ్ల ఆంజనేయులు రామ కృష్ణా రావ కలిసి మాజీ శాసనసభ్యుల సంఘం తరఫున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ముఖ్యమంత్రి గౌరవనీయులు ఎనుముల రేవంత్ రెడ్డి అపాయింట్మెంట్ కోరడం జరిగింది. ఈ విషయం పట్ల శుభ వివరాల శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించడం జరిగింది.

## ఘనంగా లక్ష దిపోత్సవం

కోరుట్ల, ప్రభాతవార్త:



పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి లక్ష దీపోత్సవం కార్య క్రమం ఘనంగా నిర్వహిం చారు.. ఈ సందర్భంగా ఆల యంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. ఈ లక్ష దీపోత్సవంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు బీర్నంది నరసింహ చారి, ఆలయ ఈఓ. విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పైడిపల్లి నరసయ్య, శ్రీ వెంకటేశ్వర భజన మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు

## నీటి సంపులో పడి కూలీ మృతి

కోరుట్ల, ప్రభాతవార్త:

కోరుట్ల పట్టణ శివారులోని మాదాపూర్ కాలనీ వద్ద గల శివరామకృష్ణ ఆగ్రో ఇండస్ట్రీ రైస్ మిల్లు లో గల నీటి సంపు లో పడి కూలీ మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బీహార్ రాష్ట్రానికి చెందిన సజ్జన్ చౌదరి ( 38 ) బాయిలర్ కు వాడే నీటి సంపు వద్ద కూర్చుని చూస్తున్నాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు జారి నీటి సంపులో పడి అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నారు.

## పలు పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి

మేడిపల్లి/ భీమారం, ప్రభాతవార్త:

మేడిపల్లి మండలంలోని కొండాపూర్, భీమారం మండలంలోని గోవిందారం గ్రామాల్లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను జిల్లా విద్యాధికారి కేలావత్ రాము గారు సందర్శించారు. పదవ తరగతి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి పదవ తరగతి పరీక్షలకు పట్టుదలతో చదువుతూ సంసిద్ధంగా ఉండాలని సూచించారు. అలాగే ప్రధానోపా ధ్యాయులు ఉపాధ్యాయులతో కార్యాచరణ ప్రణాళిక ను రూపొందించుకొని ఉదయం మధ్యాహ్నం ప్రత్యేక తరగతులలో విద్యార్థులను చదివించి 100 ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ ఆఫీసర్ చిప్ప సత్యనారాయణ గారు ప్రధానోపాధ్యాయులు అశ్వక్ హుస్సేన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన జగిత్యాల విద్యార్థులు, ఉపాధ్యాయుడు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఈ నెల 7 వ తేదీ నుంచి మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల లో జరుగుతున్న రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న జగిత్యాల విద్యార్థుల్లో ట్రాన్స్ పోర్ట్ మరియు కమ్యూనికేషన్ విభాగంలో మోంట్ కార్మెల్ హై స్కూల్ విద్యార్థి సి.హెచ్. మణిదీప్ రూపొందించిన బార్డర్ అలారమ్ ప్రాజెక్టు, సహజ వ్యవసాయ పద్ధతులలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మెట్ పల్లి విద్యార్థి వర్షిత రూపొందించిన మల్టీ పర్పస్ క్రాప్ ప్రొటెక్టర్ ప్రాజెక్టు, ఉపాధ్యాయ విభాగంలో రాయికల్ మండలం కుమ్మరి పల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కడకుంట్ల అభయ్ రాజ్ తక్కువ ఖర్చు మరియు ఖర్చు లేని బోధనోపకరణాలను రూపొందించిన సూపర్ సైన్స్ కిట్ ద్వారా విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించేలా ప్రయోగాలు ప్రదర్శించగా వీరు ఈ నెల 21 నుండి పుదుచ్చేరిలో జరిగే దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు మణిదీప్, వర్షిత ఉపాధ్యాయుడు అభయ్ రాజ్ లు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి,మహబూబ్ నగర్ కలెక్టర్ శ్రీమతి విజయేంద్రబోయి ఎస్ . ఈ.ఆర్ టి.డైరెక్టర్ రమేష్ ,జిల్లా విద్యాధికారి ప్రవీణ్ కుమార్ గారి చేతుల మీదుగా బహుమతి అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వీరిని జగిత్యాల జిల్లా విద్యాశాఖాధికారి కె. రాము, జగిత్యాల జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ అభినందించారు.

# సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం పెద్దపీట

- మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ
-146 మంది లబ్ధిదారులకు
కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ అన్నారు. తహసిల్దార్ లగిశెట్టి భూపతి అధ్యక్షతన గురువారము గంభీరావుపేట మండల కేంద్రంలోని షాది ఖానా లో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యాప్తంగా 146 మంది లబ్ధిదారులు, 1,46,16,936 రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకవైపు అభివృద్ధి చేస్తూనే మరోవైపు సంక్షేమ పథకాలు అమలుపరుస్తున్నారన్నారు. ప్రభుత్వము అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 లోపు ఉచిత విద్యుత్తు, 500 కు గ్యాస్ సిలిండర్, ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ, సన్నవడ్లకు 500 బోనస్ అమలు చేసినట్లు తెలిపారు. జనవరి 26 నుండి రైతు భరోసా సంవత్సరానికి రూ. 12 వేలు. భూమిలేని నిరుపేద కుటుంబాలకు సంవత్సరానికి 12 వేలు, కొత్త రేషన్ కార్డు లు ప్రభుత్వం అమలు చేయనున్నట్లు



వివరించారు. గతంలోని ప్రభుత్వము పార్టీ నాయకులకు కొరకు పని చేసిందని ఆరోపించారు. కార్యక్రమంలో ఎం పీ డి వో రాజేందర్, ఎ ఎం సి వైస్ చైర్మన్ పాతూరి అంజిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్, కాంగ్రెస్ నాయకులు పర్శ హన్మండ్లు, కోమిరిశెట్టి తిరుపతి, మూల రామచంద్ర రెడ్డి, పర్శరాములు, గంగి స్వామి, రాజా గౌడ్, జంగం రాజు లతోపాటు వివిధ గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## డిగ్రీ కళాశాలలో ముగ్గుల పోటీలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారము ముగ్గుల పోటీలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్, విజయలక్ష్మి అధ్యక్షతన డబ్ల్యూ ఈ సి కోఆర్డినేటర్ వాణి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కళాశాలకు చెందిన విద్యార్థినిలు ఉత్సాహంగా తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు మరియు సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను తెలియజేసే విధంగా వివిధ రకాలుగా, వివిధ రంగులతో అందంగా ముగ్గులు వేశారు. పోటీలలో పాల్గొన్న విద్యార్థినిలకు ప్రథమ ద్వితీయ,తృతీయ బహుమతులు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రభాకర్ అధ్యాపకులు పాక ధర్మపురి, శ్రవణ్, మనోహర్, కృష్ణ ప్రసాద్, మహేష్, శ్రీనివాస్,తదితర అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పబ్లిక్ పరీక్ష సమయంలో విద్యార్థులు ఒత్తిడి లేకుండా చదువుకోవాలి

-తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డ్
ప్రత్యేక అధికారిని వసుంధర

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడి లేకుండా చదువుకోవాలని ఇంటర్మీడియట్ బోర్డు ప్రత్యేక అధికారిని వసుంధర విద్యార్థులకు సూచించారు. గురువారం సెస్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు ప్రత్యేక అధికారిణి వసుంధరా దేవి స్థానిక జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీనివాస్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల రికార్డులను తనిఖీ చేశారు . అనంతరం కళాశాల విద్యార్థినులతో మాట్లాడుతూ విద్యా ప్రగతి గురించి, రాబోయే ఇంటర్ పబ్లిక్ పరీక్షల కు ఏ విధంగా ప్రిపేర్ అవుతున్నారని, సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వారికి పరీక్షల సమయంలో కలిగే ఒత్తిడిని ఎలా జయించాలి అనే విషయాల పట్ల అవగాహన కలిగించారు.రాబోయే ఇంటర్ పబ్లిక్ పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలని ఆ దిశగా కళాశాల లెక్చరర్స్ ప్రయత్నం చేయాలని అధ్యాపకులకు సూచించారు . తర్వాత విద్యార్థినులకు అల్పాహారం పంపిణీ చేసి కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి. వనజ కుమారి ,కళాశాల లెక్చరర్స్ తదితరులు పాల్గొన్నారు

## శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలి

17వ బెటాలియన్ కమాండెంట్ గంగారం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



విధినిర్వహణలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషిచేయాలని 17వ బెటాలియన్ కమాండెంట్ గంగారం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోలిస్ కానిస్టేబుల్స్ గా భర్తీ అయ్యి 9 నెలలు శిక్షణ ముగించుకొన్న అభ్యర్థుల్లో 313 మంది అభ్యర్తులు రాజన్న సిరిసిల్ల జిల్లా అర్బన్ పరిధి 17వ పోలిస్ బెటాలియన్ లో రిపోర్ట్ చేశారు.ఈ సంద్భంగా బెటాలియన్ కమాండెంట్ గంగారాం నూతనంగా బెటాలియన్ లో విధులలో చేరిన అభ్యర్థులకు శుభాకాంక్షలను తెలిపారు. విధి విధానాల గురించి, శాంతి భద్రతల పరిరక్షణకై కృషి చేయాలని అన్నారు. విధి నిర్వహణలో భాగంగా న్యాయాలకు , చట్టాలకు అనుగుణంగా నిజాయితీగా వ్యవహరించాలని పోలిస్ ఉద్యోగం ఎప్పుడు సవాళ్లు, త్యాగాలతో ముడిపడి ఇతర శాఖలకు భిన్నంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ రాందాస్ , ఆర్ ఐ లు, ఆర్ఎస్ఐలు మినిస్టీరియల్ స్టాఫ్ , బెటాలియన్ అధికారులు మరియు సిబంది పాల్గొన్నారు.

## బాలుడి వైద్యానికి జిల్లా కలెక్టర్ ఆర్థిక సహాయం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



బాలుడి వైద్యానికి జిల్లా కలెక్టర్ ఆర్థిక సహాయం అందజేశారు. ముస్తాబాద్ మండలం సేవాలాల్ తండా కు చెందిన రమావత్ చందు కొడుకు రమావత్ రోహిత్ ఇల్లంత కుంట మండలం గాలిపెల్లిలోని బీసీ సంక్షేమ హాస్టల్లో చదువుతున్నాడు. ఇటీవల పాముకాటుతో గాయపడి దవాఖానా లో చికిత్స పొందాడు. వైద్య ఖర్చులకు సంబంధించి రూ 1 లక్ష 50 వేల రూపాయల చెక్కును రమావత్ చందు భార్య రజిత కు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం అందజేశారు. విద్యార్థికి పదో తరగతి దాకా మెరుగైన విద్యను అందిస్తామని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబ సభ్యులు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిమ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు

## టిడిపి సభ్యత్వ నమోదులో పార్టీ నాయకులు

గంబీర్‌రావుపేట, ప్రభాతవార్త:

టిడిపి బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలుగుదేశం పార్లమెంట్ నియోజకవర్గ అడాక్ కమిటీ కన్వీనర్ వంచ శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ ఆవునూరు దయాకర్ రావు కోరారు. గురువారము గంభీరావుపేట మండల కేంద్రంలో పార్టీ మండల శాఖ అధ్యక్షులు చేపూరి ప్రభాకర్ ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్సాహవంతులు, చాలామంది సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. నూతన సభ్యత్వం తీసుకున్న వారికి శుభాకాంక్షలు తెలుపుతూ వారిని అభినందించారు. ప్రతి ఒక్కరూ పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. గతంలో తెలుగుదేశం పార్టీని వీడి టిఆర్ఎస్ లో చేరిన పలువురు నాయకులు తిరిగి టిడిపి పార్టీలో చేరి సభ్యత్వం తీసుకున్నారు.



## సిరిసిల్లలో టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

సిరిసిల్ల ప్రభాతవార్త:



గురువారంరోజు సిరిసిల్ల మండల విద్యాశాఖ అధికారి దూస రఘుపతితో (టీఎస్ యుటిఎఫ్) తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ వెంకంపేట హైస్కూల్‌లో జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పర్కాల రవిందర్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని,ఇంకా విడుదల కానీ స్కావెంజర్ల గౌరవ వేతన బడ్జెట్ను త్వరగా విడుదల చేసి హెచ్ఎంల అకౌంట్లో జమ అయ్యేలా చూడాలని,పెండింగ్ బిల్లులను త్వరగా మంజూరు చేయాలని, పెండింగ్లో ఉన్న మూడు డి ఏ లను ప్రకటించి పెరిగిన ధరలకు అనుగుణంగా ఉపాధ్యాయుల వేతన సవరణ చేయాలని, దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ మండల నాయకులు మరియు వేంకంపేట్ హై స్కూల్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## స్కూల్ పిల్లలకు వైద్య పరీక్షలు

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండల కేంద్రంలో గురువారం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో డాక్టర్ కార్తీక్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బోయినిపల్లి ఆధ్వర్యంలో పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజే శారు.



పిల్లలందరినీ సమావేశపరిచి వ్యక్తిగత పరిశుభ్రత, కౌమార దశలో పిల్లల ఎదుగుదల, హిమోగ్లోబిన్ లోపం వల్ల పిల్లలలో వచ్చే సమస్యలు, ఇతర ఆరోగ్య సంబంధిత విషయాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ శశికుమార్, హేమలత ఏఎన్ఎం ఉషా దేవి, స్కూల్ ప్రాథమికోన్నత ఉపాధ్యాయురాలు, తదితర టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## సహస్ర వారికోత్సవ సంబురాలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



సిరిసిల్ల పట్టణంలోని సహస్ర జూనియర్ కళాశాల 5వ వార్షికోత్సవం సహస్ర ప్రగ్యాన్ 2025 ఘనంగా నిర్వహించారు. ఈ సంధ్భర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సిద్దిరాల శ్రీనివాస్ మాట్లాడుతూ విజయాలు మనకు స్థైర్యాన్ని ఇస్తే అపజయాలు మనకు అనుభవాలని నేర్పిస్తాయని అన్నారు.స్ఫూర్తి తో ప్రయత్నాన్ని ఆపకుండా మరింత ఉత్సాహంగా విజయాలని సాధించాలని అన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ ఈ కార్యక్రమంలో డైరెక్టర్ లు నరేష్ కుమార్, రాజు, పవన్ కుమార్, కుమారస్వామి, అధ్యాపక బృందం మరియు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఆరోగ్య మహిళ క్యాంపును

# సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి





**తిమ్మాపూర్, ప్రభాత వార్త :** వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఏర్పాటు చేస్తున్న ఆరోగ్య మహిళ క్యాంపును సద్వినియోగం చేసుకొని ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. తిమ్మాపూర్ మండలంలోని రేణిగుంట గ్రామ పంచాయితీ కార్యాలయంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళ క్యాంపును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. క్యాంపు నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించి రిజిస్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మహిళలతో మాట్లాడుతూ 45 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి మహిళ ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. గ్రామంలోని ప్రతి మహిళకు తప్పనిసరిగా వైద్య పరీక్షలు జరగాలని, ఆరు నెలలకు ఒకసారి తప్పనిసరిగా ఈ ఉచిత వైద్య పరీక్షలు చేసుకోవాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనే కాకుండా గ్రామాల్లోనూ క్యాంపులు నిర్వహించి ఆరోగ్య మహిళా పరీక్షలు చేయిస్తున్నామని తెలిపారు. వ్యాధి నిర్ధారణ అయిన వారిని గుర్తించి అవసరాన్ని బట్టి ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటల్లో ఉచితంగా మెరుగైన వైద్యం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ఎంపీడీఓ విజయ్ కుమార్, కోఆర్డినేటర్ సనా, కార్యదర్శి శ్రీధర్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి బండి సంజయ్ లేఖ



**కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:** ఆరోగ్యశ్రీ, ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని, విద్య, వైద్యం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం, నిర్లక్ష్య ధోరణితో కోట్లాది మంది తెలంగాణ ప్రజలను తీవ్రమైన ఆందోళనకు గురిచేస్తోందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గురువారం బండి సంజయ్ లేఖ రాశారు. అందులో ఉన్న వివరాల మేరకు ముఖ్యంగా రాష్ట్రంలోని పేద కుటుంబాల ఆరోగ్యానికి, ఉన్నత విద్యకు భరోసాగా నిలిచిన ఆరోగ్య శ్రీ, ఫీజు రీయంబర్స్ మెంట్ పథకాలు రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంవల్ల పూర్తిగా నీరుకారిపోతున్నారు. నెలల తరబడి ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించకపోవడంతో ఈనెల 10 నుండి రాష్ట్రంలోని ప్రైవేటు ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేస్తున్నట్లు తెలంగాణ ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులు విడుదల చేసిన ప్రకటన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా కోట్లాది మంది పేద ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులు, జర్నలిస్టులు భారం పడుతున్నా మీరు పట్టించుకోకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం అమలులో మీరు అనుసరిస్తున్న తీరు "నోటితో పొగిడి నొసటితో వెక్కిరించినట్లుగ్గా ఉంది. ఒకవైపు ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచుతున్నట్లు, ఆరోగ్య సేవలను విస్తరిస్తున్నట్లు ప్రకటించిన మీరు ఆచరణకు వచ్చేసరికి అసలు బిల్లులే చెల్లించకుండా ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులను ఇబ్బంది పెడుతున్నారు. పేదలకు ప్రైవేట్ వైద్యం అందకుండా చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి దాదాపు పదేళ్ల పాలించిన బీఆర్ఎస్ పాలకులు సైతం ఏనాడూ ఆరోగ్య శ్రీ పథకాన్ని సక్రమంగా అమలు చేసిన దాఖలాల్లేవు, బకాయిలు చెల్లించకుండా పేదలకు ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం అందకుండా చేస్తూ ఆరోగ్యశ్రీ పథకానికి తూట్లు పొడిచారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరోగ్యశ్రీ బకాయిలను ఎప్పటికప్పుడు చెల్లించడంతోపాటు ఆరోగ్యశ్రీ సేవలను విస్తృతం చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన మీరు ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టాక ఇచ్చిన హామీని తుంగలో తొక్కుతున్నారన్నారు. మీ ఏడాది పాలనలో దాదాపు రూ.1000 కోట్ల మేరకు ఆరోగ్యశ్రీ బకాయిలు పెండింగ్‌లో ఉన్నట్లు నెట్ వర్క్ ఆసుపత్రులు చెబుతున్నాయి. ప్రైవేట్ ఆసుపత్రులు నిర్ణయించిన ధరతో పోలిస్తే సగానికంటే సగం తక్కువ ధరకే ఆరోగ్యశ్రీ కింద ఆపరేషన్లు నిర్వహిస్తున్నప్పటికీ, ఆ బిల్లులను కూడా నెలల తరబడి చేయకపోవడంతో సిబ్బందికి వేతనాలు, మెయింటెనెన్స్ ఛార్జీలు, ప్రభుత్వ పన్నులు చెల్లించలేక పోతున్నామని ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు వాపోతున్నాయి. ఆరోగ్యశ్రీ సేవలందించేందుకు నిరాకరిస్తున్నాయి. మీ చేతగానితనం, నిర్లక్ష్యం ఫలితంగా సకాలంలో వైద్యం అందక, ఆపరేషన్లు నిర్వహించకపోవడంతో రాష్ట్రంలో అనేక మంది రోగులు మృత్యువాత పడుతున్న సంఘటనలు తీవ్రంగా కలిచివేస్తున్నాయి. అట్లాగే ఫీజు రీయంబర్స్ మెంట్ పథకాన్ని కూడా మీరు ఉద్దేశపూర్వకంగానే నీరుగారుస్తున్నట్లు కన్పిస్తోంది. రాష్ట్రంలో ఇంటర్ నుంచి డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మ సీ, నర్సింగ్ వంటి కోర్సులను చదువుతున్న దాదాపు 13 లక్షల మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ పై ఆధారపడి విద్యను అభ్యసిస్తున్నారు. కానీ గత బీఆర్ఎస్ పాలకులు కానీ, ప్రస్తుతమున్న కాంగ్రెస్ ప్రభుత్వం కానీ ఫీజు రీయంబర్స్ మెంట్ నిధులను విడుదల చేయకపోవడంవల్ల దాదాపు రూ.7వేల కోట్లకుపైగా బకాయిలు పేరుకుపోయాయి. బిల్లుల చెల్లింపుల్లో జరుగుతున్న జాప్యం కారణంగా కాలేజీల నిర్వహణ భారమై రాష్ట్రవ్యాప్తంగా వందలాది కాలేజీలు మూసివేతకు సిద్దంగా ఉన్నాయి. తమ కాలేజీలు నడవాలంటే ఫీజు రీయంబర్స్ మెంట్ భారాన్ని విద్యార్థులే మోయాలని, లేనిపక్షంలో సర్టిఫికెట్లు ఇవ్వబోమని యాజమాన్యాలు తెగేసి చెబుతున్నాయి. దీంతో ఫీజులు చెల్లించే స్తోమత లేక లక్షలాది మంది విద్యార్థులు అల్లాడుతున్నారు. కాలేజీ యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో పై చదువులకు వెళ్లలేక కొందరు, ఉద్యోగాలకు నోచుకోక మరికొందరు తీవ్రమైన మానసిక వేదనకు గురవుతున్నా ప్రభుత్వానికి పట్టించుకోకపోవడం దారుణం. ఫీజు రీయంబర్స్ మెంట్ పెండింగ్ బిల్లుల్లో సుమారు రూ.380 కోట్ల మేరకు చెల్లిస్తామని గత ఏడాది నవంబరులో టోకెన్లను జారీ చేసినా వీటికి సంబంధించిన చెల్లింపులను నేటికీ చేయకపోవడం సిగ్గు చేటు. పేరుకుపోయిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వన్‌టైం సెటిల్‌మెంట్ పద్ధతిలో క్లియర్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు వస్తున్న వార్తలను చూసి విస్మయం కలుగుతోంది. అవేమైనా బ్యాంకు లోన్లా? వడ్డీలతో కలిపి బకాయిలు పెరిగిపోతే వన్ టైం సెటిల్ మెంట్ చేసుకోవడానికి? ఇవ్వాల్సిన సొమ్మును సకాలంలో చెల్లించకపోవడమే కాకుండా... అందులోనూ కోత విధిస్తామని చెప్పడం దుర్మార్గం. ప్రజలకు సరైన విద్య, వైద్య సేవలు అందించడం ప్రభుత్వ కనీస బాధ్యత. కానీ ముఖ్యమంత్రి హోదాలో మీరు వ్యవహరిస్తున్న తీరును చూస్తుంటే ఆ బాధ్యతలను పూర్తిగా విస్మరిస్తున్నట్లు స్పష్టం కన్పిస్తోంది. ఫీజు రీయంబర్స్ మెంట్, ఆరోగ్యశ్రీ బకాయిల విలువ రూ.8వేల కోట్ల లోపే. 2 లక్షల 75 వేల కోట్ల రూపాయల బడ్జెట్ రూపొందించిన మీకు అందులో నుండి రూ.8 వేల కోట్లు చెల్లించి లక్షలాది మంది రోగులను, విద్యార్థులను ఆదుకోలేరా? విదేశీ పర్యటనలు, ఢిల్లీ పర్యటనలు, మూసీ పునరుజ్జీవం, ఫోర్త్ సిటీ పేరుతో వేల కోట్లు ఖర్చు చేస్తున్న మీకు రూ.8 వేల కోట్లు చెల్లించేందుకు మనసు రాకపోవడం శోచనీయం. పేదల ప్రాణాలంటే మీకెంత చులకన ఉందో, విద్యార్థుల భవిష్యత్తుపట్ల మీకెంత చిన్నచూపు ఉందో దీనినిబట్టి తేటతెల్లమవుతోంది. ఇకనైనా పేదల పట్ల మీరు చూపుతున్న వివక్షను విడనాడాలి. తక్షణమే ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రుల ప్రతినిధులతో, ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలతో సమావేశమై ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి గారి నాయకత్వంలో విద్యార్థుల, పేదలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధం. జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నాం.

## ప్రభుత్వ గురుకులాలలో పిల్లలను చేర్పించండి : డిఆర్డిఓ శ్రీధర్



**మానకొండూర్, ప్రభాతవార్త :** ప్రభుత్వ గురుకులాలలో పిల్లలను తల్లిదండ్రులు చేర్పిస్తే, వారి బంగారు భవిష్యత్తును ప్రభుత్వమే తీర్చిదిద్దుతుందని కరీంనగర్ డిఆర్డిఓ శ్రీధర్ తెలిపారు. గురువారం ప్రభుత్వ గురుకులాల్లో చేరండి విజేతలుగా నిలువండి అనే నినాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముద్రించిన, గురుకులాల కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ పోస్టర్ ను దేవంపల్లి గురుకులంలో డి ఆర్ డి ఓ శ్రీధర్ ఆవిష్కరించారు. గురుకులాల కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ కోసం తల్లిదండ్రులు తమ పిల్లల కోసం దరఖాస్తు చేసుకొని గురుకులాల్లో విద్యార్థులను చేర్పించాలన్నారు. దరఖాస్తుకు చివరి తేదీ ఫిబ్రవరి ఒకటో తారీకు అని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జగన్నాథం, ఎంపీడీవో వరలక్ష్మి, ఎంపీ ఓ కిరణ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ కొమురయ్య, రబియ, పేరెంట్స్ మొగురం రమేష్, ఆవుల శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## స్థానిక సమరంలో

# సత్తా చాటుతాం..

### ప్రభుత్వ పథకాలతోనే గెలుపు మార్గం సుగమం

### మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి..



**మానకొండూర్, ప్రభాతవార్త:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం ఓ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. స్థానిక సమరంలో కాంగ్రెస్ విజయం ఖాయమని, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ హవా కొనసాగిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు తాను ప్రాతినిథ్యం వహిస్తున్న మానకొండూర్ నియోజకవర్గంలోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో జరిగిన పార్టీ విస్తృతస్థాయి సమావేశాలు విజయవంతమయ్యాయని, పార్టీశ్రేణులంతా సమావేశాలకు ఉత్సాహంగా తరలి వచ్చారని, వారిలో సమరోత్సాహం కనిపించిందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకు వెళ్లాలని, బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల మధ్య గల తేడాలను ప్రజలకు విడమరచి చెప్పాలని, అలాగే స్థానిక సమరానికి సమాయత్తం కావాలని, ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా పని చేయాలని పార్టీశ్రేణులకు దిశానిర్దేశం చేసినట్టు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వివరించారు. ఎన్నికల్లో పంచాయతీ ఎన్నికల్లో పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపిస్తామని, పంచాయతీలపై పార్టీ పతాకాలు ఎగురవేస్తామని కార్యకర్తలు ధీమాగా చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అంతే కాకుండా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల వల్ల అన్ని వర్గాలు ప్రజలు లబ్ధిపొందుతున్నారని, ప్రభుత్వ పథకాలతోనే గెలుపు మార్గం సుగమవుతుందని ఎమ్మెల్యే ధీమావ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే మానకొండూర్ నియోజకవర్గంలో 330 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే కవ్వంపల్లి వివరించారు. గత బీఆర్ఎస్ నిర్బంధ, నిరంకుశ పాలనలో ప్రజలు అష్టకష్టాలకు గురయ్యారని, ఓట్లేసి గెలిపించిన ప్రజలను ఏమాత్రం పట్టించుకోకుండా ముఖం చాటేశారని ఎమ్మెల్యే ఆరోపించారు. అందుకే తెలంగాణ ప్రజలు కేసీఆర్ పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్ కు పట్టం గట్టారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతోందని, కాంగ్రెస్ పాలనలో అన్నివర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని, ముఖ్యంగా రైతుల కళ్లల్లో ఆనందాన్ని చూడగలుగుతున్నామన్నారు ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే ఐదు గ్యారెంటీలను అమలుచేసి ప్రజలందరికీ అండగా నిలుస్తున్నామన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ పట్ల విశ్వాసంతో ఉన్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడం ఖాయమని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ధీమా వ్యక్తం చేశారు.

# వసతి గృహాల్లో శుభ్రత, నాణ్యత పాటించాలి

## -నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు -కలెక్టర్ పమేలా సత్పతి





**కరీంనగర్,ప్రభాతవార్త:** జిల్లాలోని అన్ని ప్రభుత్వ వసతి గృహాల్లో శుభ్రత పాటించాలని, నాణ్యమైన సరుకులు వినియోగించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వసతి గృహ సంక్షేమ అధికారులను ఆదేశించారు. ఎవరైనా నిబంధనల ఉల్లంఘనకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హాస్టల్ నిర్వహణపై వసతి గృహాల ప్రత్యేక అధికారులు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, వార్డెన్లకు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సరుకుల సరఫరాదారు నుండి ఏ రోజుకు కావలసిన సరుకులను ఆ రోజు స్వీకరించాలని అధికారులకు సూచించారు. నిలువ ఉండేలా ఎక్కువ సరుకులను సరఫరా చేస్తే నిబంధనల ప్రకారం చర్య తీసుకుంటామన్నారు. వంట పాత్రలను, వంట గదిని శుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఆర్వో వాటర్ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. డైనింగ్ టేబుల్ శుభ్రంగా ఉండాలని, తాగునీటిని మిషన్ భగీరథ విభాగం వారితో పరీక్ష చేయించాలని ఆదేశించారు. అవసరానికి మించి కూరగాయలు పాలు వంటివి తీసుకోరాదని, ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని నిలువ చేయరాదన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన కామన్ డైట్ మెనూలో పేర్కొన్న విధంగానే అల్పాహారం, భోజనం అందజేయాలన్నారు. మెనూ అమలు చేయని అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వసతి గృహాలను ప్రత్యేక అధికారులు నిత్యం క్షేత్రస్థాయి సందర్శన చేయాలన్నారు. ఎంఈఓలు కూడా హాస్టల్లో భోజనాల తయారు తీరును పరిశీలించాలన్నారు. నూతన కామన్ మెనూ అమలు కోసం ఇంకా ఏమైనా వంట పాత్రలు వంటివి కావాలంటే అందిస్తామన్నారు. హాస్టల్లో ఏవైనా మరమ్మత్తులు ఉంటే పూర్తి చేయిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్ఓ పవన్ కుమార్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



**మానకొండూర్, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఈదులగట్టేపల్లి గ్రామ కరీంనగర్ వరంగల్ ప్రధాన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో గంగినేని అజయ్ (22) అనే యువకుడు మృతి చెందినట్లు గ్రామస్తులు గురువారం తెలిపారు. మండలంలోని పెద్దూరుపల్లి గ్రామానికి చెందిన అజయ్ తన బైక్ పై పని నిమిత్తం కరీంనగర్ కు వెళ్తున్నాడు. కరీంనగర్ వరంగల్ ప్రధాన రహదారి అయిన ఈదుల గట్టేపల్లి పెట్రోల్ బంక్ సమీపంలో లారీ డ్రైవర్ ఒక్కసారిగా బ్రేక్ వేయడంతో వెనకాలే ద్విచక్ర వాహనంపై వెళుతున్న అజయ్ లారీని ఢీకొనడంతో తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి సంపత్ జీవనోపాధికై విదేశాలకు వెళ్ళాడు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేర కు కేసునమోదు చేసుకున్నట్లు మానకొండూరుసిఐలక్ష్మీనారాయణ తెలిపారు.

# పారమితలో సమతుల్య ఆహారంపై శిక్షణ



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ మంకమ్మతోట లోని పారమిత లిటిల్ జీనియస్ పాఠశాల (పి.ఎల్.జి) లో 3 రోజులుగా పోషణ ప్రాముఖ్యత గురించి దేవేందర్ (డైటీషియన్) చే శిబిరాన్ని నిర్వహించింది. గురువారం ఈ శిబిరంలో పిల్లలకు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, వాటి ప్రాముఖ్యతపై తల్లులకు అవగాహన కల్పించడం, పోషకమైన ఆహారాన్ని ప్రోత్సహించడంలో ఆచరణాత్మక చిట్కాలను అందించడం పై దృష్టి పెట్టామని ప్రధానోపాధ్యాయులు కవిత తెలిపారు. పిల్లలలో సరైన పెరుగుదల, వారి అభివృద్ధికి సమతుల్య ఆహారం ప్రాముఖ్యతను శాస్త్రీయ పద్ధతిలో తెల్పడం జరిగిందన్నారు. పిల్లల ఆహారంలో ఆరోగ్యకరమైన ఆహారాన్ని పరిచయం చేయడానికి ఆచరణాత్మక చిట్కాలు తెలిపారు. హెల్తీ స్నాక్ ఐడియాలు, మీల్ ప్లానింగ్ సూచనలు వంటి పిల్లల లో సాధారణ పోషకాహార సవాలును నిర్వహించడానికి వ్యూహాలు వెల్లడించారు. ఎటువంటి పౌష్టికాహారం పిల్లల శరీరం, మనస్సు అభివృద్ధిని మెరుగుపరుస్తుంది అన్న దాని విషయంలో విశ్లేషణాత్మకంగా చర్చ జరిగిందన్నారు. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా.. ఇ. ప్రసాద్ రావు మాట్లాడుతూ విద్యలో సమతుల్యమైన ఆహారం అనేది ఒక భాగమన్నారు. కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోద రావు, ప్రధానోపాధ్యాయుడు కవిత, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శిశుగృహ నుంచి శిశువు దత్తత



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని కరీంనగర్ శిశు గృహంలో పెరుగుతున్న నాలుగు నెలల మగ శిశువును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతులమీదుగా సిద్దిపేటకు చెందిన పిల్లలు లేని దంపతులకు దత్తత ఇచ్చారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం జరిగిన దత్తత కార్యక్రమం సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలన్నారు. అందుకు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం భగత్ నగర్ కరీంనగర్ లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, డిసిపిఓ పర్వీన్, పిఓ తిరుపతి, శిశు గృహ మేనేజర్ తేజస్వి, సోషల్ వర్కర్ రాజేష్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేను త్వరగా పూర్తి చేయాలి

## డిప్యూటీ కమీషనర్ స్వరూప రాణీ



**కరీంనగర్ కార్పొరేషన్,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ స్వరూప రాణీ అధికారులను ఆదేశించారు. కరీంనగర్ లోని 9 వ డివిజన్ కోతిరాంపూర్ లో గురువారం ఆమె పర్యటించారు. కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ ఆదేశాల ప్రకారం కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే పై సూపర్ చెక్ వెరిఫికేషన్ చేశారు. పోచమ్మ వాడతో పాటు పలు కాలనీల్లో స్వయంగా పర్యటించారు. సర్వేయర్లు చేస్తున్న సర్వే ప్రక్రియను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసి పరిశీలించారు. ఆప్ లో నమోదు చేస్తున్న వివరాలకు సంబంధించిన రూఫ్ టైప్, వాల్ టైప్, ఓనర్ షిప్ ఆఫ్ రెసిడెన్సీ, అప్లికెంట్ నివాసం ఉంటున్నాడా లేదా అన్న కొనాల్లో డీప్ పరిశీలించారు. అనంతరం సర్వే వేగవంతం పై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా స్వరూప రాణీ మాట్లాడుతూ సర్వే అధికారుల వారిగా ఉన్న టార్గెట్ దరఖాస్తులను వేగవంతం గా పూర్తి చేయాలన్నారు. సర్వే ఆప్ లో అన్ని వివరాలు పక్కాగా నమోదు చేయాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం వివరాలను నమోదు చేయాలని ఎలాంటి తప్పిదాలు జరగకుండా జాగ్రత్తలు తీసోవాలని సర్వే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## బీజేపీ మండల అధ్యక్షులుగా పోలోజు సంతోష్



**చిగురుమామిడి, ప్రభాత వార్త :** చిగురుమామిడి మండలం ముదిమా నిక్యం గ్రామానికి చెందిన పోలోజు సంతోష్‌ను చిగురుమామిడి మండల బీజేపీ పార్టీ మండల నూతన అధ్యక్షులు గా నియమించి, గురువారం రోజున నియామకపు ఉత్తర్వులు జారీ చేస్తున్నట్లు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్ రెడ్డిఒక ప్రకటన లో తెలిపారు. అధ్యక్షులుగా నియామకం అయిన పోలోజు సంతోష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ నా పై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించి, నియామకానికి సహకరించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్ రెడ్డి, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణా రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటి రెడ్డి రాంగోపాల్ రెడ్డి, బీజేవైఎం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దుర్శెట్టి సంపత్, హుస్నాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి గార్లకు ధన్యవాదాలు తెలిపారు. చిగురుమామిడి మండలం లో బీజేపీ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గడప గడపకు చేరవేయటంలో కృషి చేస్తానని సంతోష్ తెలిపారు. సంతోష్ నియామకం పట్ల మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

## సహృదయతను చాటుకున్న పూర్వ విద్యార్థులు

### -- ఆర్వో ప్లాంట్ మరమ్మతుకు ఆర్థిక సహాయం

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

తాము చదువుకున్న కళాశాలను గుర్తుంచుకొని, దాని అభివృద్ధి కోసం ఆర్థిక సహాయం అందజేసి తమ సహృదయతను చాటుకున్నారు. హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1986 - 88 లో ఎంపీసీ, బైపీసీ లు చదివిన విద్యార్థులు మైత్రి వెల్ఫేర్ అసోసియేషన్ గా ఏర్పాటు చేసుకున్నారు. తాము చదువుకున్న కళాశాలలో ఆర్వో ప్లాంట్ చెడిపోయి పిల్లలు ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న వారు గురువారం కళాశాలకు వచ్చి ఆర్వో ప్లాంట్ మరమ్మత్తుకై ప్రిన్సిపల్ ఆంజనేయరావుకు 25 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ చదువుకున్న కళాశాల బాగుకోసం ముందుకు వచ్చిన మీ గొప్పతనాన్ని అభినందిస్తున్నామని అన్నారు. మీలా ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి ఆదర్శవంతమైన సమాజాన్ని తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మైత్రి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జి. సురేందర్ రెడ్డి, కార్యదర్శి జి. రవీందర్, బండ శ్రీనివాస్, గోస్కుల శ్రీనివాస్, వేల్పుల రత్నం, కేసరి మధుకర్ రావు, అధ్యాపకులు జి. తులసిదాస్, పున్నం చందర్, బండి రాజశేఖర్, మురళీ మోహన్, వనమాల, విద్యార్థులు పాల్గొన్నారు.



## సంగారెడ్డి లో జరిగే సిపిఎం రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయండి

*జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాత వార్త:*

ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి లో జరిగే సిపిఎం నాలుగవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కొప్పుల శంకర్ అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలో సిపిఎం పార్టీ రాష్ట్ర 4వ మహాసభల కరపత్రంను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ గతంగా గత మూడు నెలలుగా శాఖ మహాసభల నుండి మండల, జిల్లా మహాసభలు జరుపుతుందని అన్నారు. సంస్థగతంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర మహాసభలు తోడ్పడతాయని, అదే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు సిపిఎం పార్టీ నిరంతరం ప్రజా పోరాటాలను నిర్వహిస్తుందని అన్నారు. రాష్ట్రంలో కార్మిక వర్గం కోసం, రైతాంగం కోసం, వ్యవసాయ కూలీల కోసం అట్టడుగు పేద ప్రజల వైపున నిలబడి నికార్సుగా ప్రజా పోరాటాలు నిర్వహించే ఎర్ర జెండా పార్టీ సిపిఎం పార్టీ అని, అనేక పోరాటాలు నిర్వహించి ప్రజల పక్షాన ప్రభుత్వాలతో పోరాడి అనేక హక్కులు సాధించిన పార్టీ అని అన్నారు. రానున్న రోజులలో ప్రజల్లోనే ఉంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేసేంతవరకు ప్రజలతో మమేకమై ఐక్యపరిచి ఐక్య పోరాటాలు నిర్వహించేందుకు, ఎన్నికల హామీలను అమలు చేసేంతవరకు బలమైన ప్రజా ఉద్యమాలను చేపట్టేందుకు ఈ రాష్ట్ర మహాసభలు తోడ్పడుతాయని తెలిపారు. పాలక పార్టీలు ఓట్లు, సీట్లే లక్ష్యంగా ఎన్నికల ముందు అనేక హామీలను ఇచ్చి గెలిచిన తర్వాత ప్రజలను విస్మరిస్తున్నాయని ఆరోపించారు. ఒకపక్క రాష్ట్రంలో ఆరు గ్యారంటీలు అమలుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, సంవత్సర కాలం పూర్తి అయిన, ఒకటి రెండు పథకాలు మినహా, మిగతా గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమవుతుందని, ఇచ్చిన హామీల కట్టుబడి నెరవేర్చాలని లేనట్లయితే ప్రజా ఉద్యమాలు ఎదుర్కోక తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కదిరి రమేష్, కొంకట చంద్రయ్య, సభ్యులు మాట్ల చిరంజీవి, మోర మహేష్, వయసు చేరాలు, రాసపల్లి శంకర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్జీ 1ను సందర్శించిన చీఫ్ కజ్వరేటర్ ఆఫ్ ఫారెస్ట్

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

సిసిఎఫ్ కాళేశ్వరం సర్కిల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డాక్టర్ బి.ప్రభాకర్ జిల్లా ఫారెస్ట్ అధికారి సిహెచ్.శివయ్యతో కలిసి గురువారం సింగరేణి ఆర్జీ 1 ఏరియాను సందర్శించారు. సందర్శనలో భాగంగా బంగ్లాస్ ఏరియాకు వచ్చిన వారికి ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్ పూలబొకే అందజేసి, శాలువా కప్పి స్వాగతం పలికారు. ముందుగా కాంపెన్సెటరీ ఆఫరెస్టేషన్‌లో భాగంగా సుమారు 650 హెక్టార్ల విస్తీర్ణంలో గల మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గనికి సంబంధించి మ్యాప్‌లను పరిశీలించారు. అనంతరం ఎంఒసిపి గనిని సందర్శించి, మేడిపల్లి వ్యూపాయింటగ్ వద్ద నుంచి క్వారీలో ఓవర్ బర్డెన్ డంప్‌లపైన పెచిన అటవీ ఏరియాను పరిశీలించారు. కొత్తగూడెంలో వికె ఓసిపి ప్రాజెక్ట్ కోసం మేడిపల్లి ఉపరితల గని వద్ద ప్రతిపాదించిన ఫారెస్ట్ ల్యాండ్‌లను పరిశీలించారు. మేడిపల్లి ఓసిపి గని పరిసరాలలో అటవీని విస్తారంగా ఏ విధంగా అభివృద్ధి చేయాలో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం గోపాల్ సింగ్, ఎస్టేట్ డిజిఎం కుమారస్వామి, ఏరియా ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, ఫారెస్ట్ అధికారి కర్ణ, ఎస్టేట్ మెనేజర్ సాంబ శివ రావు, మెనేజర్ మల్లికార్జున్ యాదవ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## ముగ్గుల పోటీలు

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

గోదావరిఖని మార్కండేయకాలనీలోని శ్రీ లిటిల్ జూనియర్స్ ప్లే స్కూల్ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్, అంజనీ పుత్ర ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ గుర్రాల సురేష్, పాఠశాల కరస్పాండెంట్ రేణిగుంట తిరుపతి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలు రంగు రంగుల రంగవల్లులు వేశారు. ఈ సందర్భంగా వారు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నిర్మల దేవి, ప్లేస్కూల్ అధ్యాపకులు సుస్మిత, స్వప్న, వాణిశ్రీ, సుమలత, మాధవి, అనూష, శిరీష, రంజిత్ కుమార్ యాదవ్, వెంకటేష్, కిషోర్, గణేష్ తదితరులున్నారు.



# హుజూరాబాద వార్త



## ఘనంగా రామ శ్రీనివాస్ వర్ధంతి వేడుకలు

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

పద్మశాలి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రామ శ్రీనివాస్ ప్రథమ వర్ధంతి వేడుకలు గురువారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్, నాయకులు అడిచెర్ల శ్రీనివాస్, చిలుకమారి శ్రీనివాస్, సంగం సత్యనారాయణ, జడల చిరంజీవి, ఇప్పకాయల సాగర్, కూరపాటి రామచంద్రం, గుండేటి దేవయ్య, వేముల యాదగిరి, రాజేందర్, కోక్కుల అశోక్, ఎనగందుల వెంకటేశ్వర్లు, సంగం శ్రీనివాస్, అడిచర్ల సంపత్, మంద బిక్షపతి, సంఘం శ్రీనివాస్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఫాతిమా షేక్ జయంతి వేడుకలు

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

దేశంలో మొదటి ముస్లిం ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ జయంతి వేడుకలు గురువారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉర్దూ మీడియం పాఠశాలలో జరిగాయి. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ గందే రాధిక మాట్లాడుతూ.... మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, టీచర్ ఫాతిమాను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ తమ్మిశెట్టి వినోద్ కుమార్, కౌన్సిలర్లు ఉజ్మా నూరిన్, బర్మావత్ యాదగిరి నాయక్, జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ ఎస్కె జలీల్, అధికార ప్రతినిధి సొల్లు బాబు, అంబేద్కర్ కమిటీ చైర్మన్ మహమ్మద్ ఖాలీద్ [illegible], జ్యోతిరావు పూలే కమిటీ చైర్మన్ ఉప్పు శ్రీనివాస్ పటేల్, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ తిరుపతి, మండల ప్రెసిడెంట్ కిరణ్, మాజీ అధ్యక్షులు కాజీపేట శ్రీనివాస్, ఎండి. అప్సర్, తౌసిఫ్, మొహమ్మద్ ఆలీమ్, వేల్పుల రత్నం, ఎండి. బాబా, ఎండి. మున్నా, గోస్కుల మధు, తులసి లక్షణామూర్తి, ఎండి. అజ్జు పాల్గొన్నారు.



## యూరియా వాడకం పై రైతులకు అవగాహన

*బోయినిపల్లి, ప్రభాత వార్త:*

రైతులకు యూరియా అవసరం మేర వాడండండని, ఒక ఎకరం వరి సాగు చేయడానికి దాదాపు 46 కేజీ ల నత్రజని అవసరం, నత్రజనిని అధికంగా యూరియా రూపంలో అందిస్తాము కాబట్టి 2 బస్తాల యూరియా అవసరం పడుతుందని బోయినిపల్లి మండలం కోరెం గ్రామంలో ప్యాక్స్ చైర్మన్ తీపిరెడ్డి కిషన్ రెడ్డి తో కలిసి ఏవో ప్రణీత వివరించారు. పైరుకు నత్రజని అవసరం మొదటి నుండి చివరి వరకు ఉంటుంది కాబట్టి దీనిని 3 లేక 4 దఫాలుగా వాడాలని, నాట్లు వేసేప్పుడు పిలక దశలో, చిరుపొట్ట దశలో నీరు తీసివేసి బురద పదును మీద చల్లి 2448 గంటల తర్వాత నీరు పెట్టాలని, విచక్షణ రహితంగా యూరియా వాడితే తేలికగా నీటిలో, గాలిలో కలిసి పోతుంది కనుక గాలి, నీరు కలుషితం అవుతాయని, పైరు విపరీతంగా పెరిగి పడిపోతుందని, పూత ఆలస్యంగా వచ్చి పంట కాలం పెరగడం, తాలు గింజలు ఏర్పడడం జరుగుతుందని, యూరియా అధికంగా వాడిన పంట దగ్గరకి చీడ పీడలు సులభంగా చేరతాయి అని ఏవో ప్రణీత రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# పండగకు ఊరికి వెళ్తే... పోలీసు వారి సూచనలు పాటించాలి

**- సోషల్ మీడియాలో ట్రావెల్స్ ప్లాన్స్ అప్డేట్స్ పెట్టవద్దు**

**- రామగుండం పోలీసు కమిషనర్ ఎం.శ్రీనివాస్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.

సంక్రాంతి పండగ సెలవులకు సొంత ప్రాంతాలకు, బంధువుల ఇండ్లకు, విహార యాత్రలకు వెళ్లే వారు పోలీసు శాఖ వారి సూచనలు పాటించాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఒక ప్రకటనలో సూచించారు. చోరీల నియంత్రణకు అన్ని రకాల చర్యలు చేపట్టామని అన్నారు. ఊరికి వెళ్లాల్సి వస్తే విలువై బంగారు, వెండి ఆభరణాలు, డబ్బులు బ్యాంక్ లాకర్లలో భద్ర పరుచుకోవాలని, లేదంటే మీ ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోవాలని, బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదని, తమతో పాటే తీసుకు వెళ్లాలని, సెలవుల్లో బయటకు వెళ్తున్నప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం, సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సార్స్ ఏర్పాటు చేసుకోవడం మంచిదని, తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరిగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని, వారి వివరాలు నమోదు చేసుకొని వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తామని, వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్క్ చేయాలని, తప్పనిసరిగా వాటికి చైన్స్‌లో లాక్ వేయాలని సూచించారు. నమ్మకమైన వ్యక్తులను మాత్రమే వాచ్‌మెన్, సెక్యూరిటీ గార్డ్స్, సర్వెంట్‌గా నియమించుకోవాలని, ఇంట్లో స్వీయ రక్షణ సిసి కెమరాలను అమర్చుకోవాలని, ఆన్‌లైన్‌లో ఎప్పటకప్పుడు మొబైల్‌లో మీ ఇంటిని, పరిసరాలను లైవ్ ప్రత్యేక్షంగా చూసుకోవచ్చని, సెక్యూరిటీ సర్వేలెన్స్‌కు సిసి కెమరాలు ఎంతో ఉపయోగపడుతాయని తెలిపారు.



ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలని, ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టన్ వేయాలని, ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలని, ఇంట్లో లేనప్పుడు పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చుమని చెప్పాలని, ఇంటి ముదు చెత్తా చెదారం, న్యూస్ పేపర్స్, పాల ప్యాకెట్స్ జమా కానివ్వకుండా చూడాలని, వాటిని కూడా గమనించి నేరస్తులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉంటుందని తెలిపారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీస్ స్టేషన్‌కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలని, డయల్ 100కు కాల్ చేయాలని, ప్రజలు పోలీసు శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరిస్తే చోరీలు నియంత్రించడం సులభం అవుతుందని తెలిపారు.

## 10 నుంచి టాస్క్ ద్వారా వివిధ కోర్సులు శిక్షణకు రిజిస్ట్రేషన్లు ప్రారంభం

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- 20 నుంచి శిక్షణ తరగతులు మొదలు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ఈ నెల 10 నుంచి టాస్క్ ద్వారా వివిధ కోర్సులు శిక్షణకు రిజిస్ట్రేషన్లు ప్రారంభం అవుతాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ విద్యార్థినీ విద్యార్థులు ఇటీవల రాష్ట్ర ఐటి శాఖ మంత్రి ప్రారంభించినటువంటి నైపుణ్యాభివృద్ధి కేంద్రం టాస్క్ ద్వారా వివిధ కోర్సులకు సంబంధించి శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ శిక్షణా తరగతులలో ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షలకు నిష్ణార్థులైన బోధకులచే తరగతులను నిర్వహించడం జరుగుతుందని, అంతేగాకుండా టాస్క్ కేంద్రంతో ఒప్పందం కుదుర్చుకున్న బహుళ జాతి సంస్థలలో ఉద్యోగ అవకాశాలను కూడా ఇప్పించడం కోసం జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఔత్సాహికులైన నిరుద్యోగ విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని, ఆసక్తి గల విద్యార్థులందరూ టాస్క్ కేంద్రానికి వచ్చి తమ పేర్లు నమోదు చేసుకోవాలని, జనవరి 10 నుంచి రిజిస్ట్రేషన్లు ప్రారంభమవుతాయని, అదేవిధంగా తరగతులు 20 నుంచి ప్రారంభమవుతాయని, ఇతర వివరాలకు పెద్దపల్లి ఎంపిడిఓ ఆఫీస్ ఆవరణలో గల టాస్క్ ఆఫీస్‌లో సంప్రదించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## సింగరేణి డైరెక్టర్ (పా)కు సమస్యలపై ఎఐటియుసి నేతల వినతి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి రామగుండం రీజియన్‌కు వచ్చిన డైరెక్టర్ (పా) వెంకటేశ్వర్ రెడ్డికి ఎఐటియుసి ఆర్జీ 2 నాయకులు ఇల్లందు క్లబ్ గెస్ట్‌హౌస్‌లో కలిసి కార్మికుల సమస్యలపై గురువారం వినతి పత్రాన్ని సమర్పించారు. గోదావరిఖని నుంచి సెంటినరీ కాలనీ కోల్ కారిడార్ రోడ్డు రిపేర్ చేయించాలని, యైటింక్లయిన్‌కాలనీ డిస్పెన్సరీలో 24గంటలు డాక్టర్లను ఏర్పాటు చేసి వైద్య సౌకర్యం మెరుగు పరచాలని, సమ్మర్‌కు ముందే ఇబ్బంది పడుతున్న యైటింక్లయిన్‌కాలనీ కార్మిక కుటుంబాలకు సరిపడా గోదావరి వాటర్‌ను సప్లై చేయాలని, ఓసిపి 3లో మెరుగైన ఉత్పత్తి సాధించడానికి నూతన డోజర్లను, గ్రేడర్లను అందుబాటులోకి తీసుకు రావాలని, గతంలో ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం జూనియర్ అసిస్టెంట్ ఖాళీలను వెంటనే భర్తీ చేసేందుకు పరీక్షలు నిర్వహించి, ఫిజికల్ డిజెబులిటీ వారికి కూడా రిజర్వేషన్ కల్పించాలని కోరారు. వినతి అందించిన వారిలో ఎఐటియుసి ఆర్జీ 2 బ్రాంచ్ కార్యదర్శి జిగురు రవీందర్, నాయకులు అన్నా రావు, శ్యాంసన్, రవి కుమార్, మోటపలుకుల మహేందర్, రాజసాగర్, చిట్టంపల్లి మహేందర్, శ్రీనివాస్, ధనుంజయ్, గట్టయ్య తదితరులున్నారు.

## మోడల్ స్కూల్ సీట్ల భర్తీకి దరఖాస్తు చేసుకోవాలి

ప్రభాతవార్త కాల్వ శ్రీరాంపూర్

కాల్వ శ్రీరాంపూర్ మండలం మల్యాల మోడల్ స్కూల్ లో ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ ఎల్ సత్యనారాయణ తెలిపారు 2025 26 విద్యా సంవత్సరానికి నోటిఫికేషన్ వెలువడిందని ఈనెల 28 వరకు ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరిస్తారని మార్చి మూడున ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు ఓసీలకు 200 ఫీజు ఎస్సీ ఎస్టీ అండ్ బీసీలకు 125 కి చెల్లించి ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు

## బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడిగా కొప్పుల మహేష్

జూలపల్లి,ప్రభాతవార్త:



బారతీయ జనతా పార్టీ కేంద్ర,రాష్ట్ర కమిటీ నిర్వహించిన ఎన్నికల్లో బీజేపీ మండల అధ్యక్ష పదవి మరోసారి కొప్పుల మహేష్ నే వరించింది.ఈ సందర్భంగా కొప్పుల మహేష్ మాట్లాడుతూ రెండోసారి పార్టీ మండల అధ్యక్ష పదవికి ఎన్నిక కావడం చాల ఆనందంగా ఉందన్నారు.క్రమశిక్షణ కు మారుపేరై దేశ సంస్కృతిని కాపాడుతూ దేశం కోసం ధర్మం కోసం పాటుపడే పార్టీ కి సేవలందించటం గొప్ప విషయమన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీ విజయానికి కృషి చేస్తానన్నారు.కేంద్ర,రాష్ట్ర కమిటీ నిర్వహించిన ఈ ఎన్నికల్లో ఓటర్లుగా సహకరించిన బూత్ అధ్యక్షులు క్రియా శీలక సభ్యులు అలాగే సీనియర్ నాయకులకు పార్టీ అధిష్టానానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఆధునిక సాగు పద్ధతులతో మంచి ఉత్పత్తి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ఆధునిక సాగు పద్ధతులతో మంచి ఉత్పత్తి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో విఘ్నేశ్వర డ్రోన్స్ సేల్స్ అండ్ సర్వీసెస్ ఆధ్వర్యంలో 4 డ్రోన్ వాహనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధునిక పద్ధతులలో వ్యవసాయం చేయడం ద్వారా రైతులకు మరింత లాభం, లబ్ధి చేకూరుతుందని, వ్యవసాయ యాంత్రీకరనలో భాగంగా నాట్లు వేయటం, పురుగుల మందు, గడ్డి మందు స్ప్రే చేయడం, ఎరువుల వినియోగం వంటి వాటికి డ్రోన్ సేవలను వినియోగించవచ్చని అన్నారు. ఈ సేవలు అవసరమైన రైతులు బంధంపల్లిలోని శ్రీ విఘ్నేశ్వర డ్రోన్స్ సేల్స్ అండ్ సర్వీసెస్‌ను సంప్రదించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఆదిరెడ్డి, విఘ్నేశ్వర డ్రోన్ నిర్వహకులు రమేష్, సంపత్, మహేందర్, అఖిల్, రాజు సంబంధిత అధికారులు



# పెద్దపల్లి వార్త



## బిజెపి పట్టణ అధ్యక్షులుగా కూకట్ల నాగరాజు

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులుగా కూకట్ల నాగరాజు ను జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునీల్ రెడ్డి నియామకం చేసి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి ప్రోత్సహించిన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పెద్దపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ దుగ్యాల ప్రదీప్ కుమార్ కు , రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు శీలారపు పర్వతాలు, జిల్లా సభ్యత్వ ప్రభారి అర్కుల్ల పోశం , అసెంబ్లీ సభ్యత్వ ప్రముక్ పాల్సాని సంపత్ రావు , టౌన్ ఇంచార్జ్ ఎర్రోళ్ల శ్రీకాంత్, బిజెపి సీనియర్ నాయకులకు కృత జ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కూకట్ల నాగరాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో మూడోసారి బాధ్యతలు అప్ప చెప్పినందుకు బాధ్యతను సక్రమంగా నిర్వహించి బిజెపి బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

## విద్యార్థి దశ నుంచి ట్రాఫిక్ రోడ్డు సేఫ్టీపై అవగాహన ఉండాలి

– పెద్దపల్లి ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



విద్యార్థి దశ నుంచి ట్రాఫిక్ రోడ్డు సేఫ్టీపై అవగాహన ఉండాలని, రోడ్డు భద్రత నియమాలు ప్రతీ ఒక్కరూ పాటించాలని పెద్దపల్లి ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్ సూచించారు. పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు రోడ్డు భద్రతపై, ట్రాఫిక్ రూల్స్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ లైసెన్స్ లేకుండా మైనర్స్ వాహనాలు నడపరాదని, అది చట్ట ప్రకారం నేరమని సూచించారు. మీ తల్లిదండ్రులు, మీ కుటుంబంలో, బంధువులు, పెద్ద వారు వాహనాలు నడిపేటప్పుడు సీటు బెల్ట్, హెల్మెట్లు తప్పనిసరిగా ధరించాలని, ఫోన్‌లో మాట్లాడుతూ వాహనాలు నడపటం చట్టరిత్యా నేరమని, అదేవిధంగా మద్యం సేవించి, ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించి వాహనాలు నడిపి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని, మీరు వారికి చెప్పాలని వారికి అవగాహన కల్పించాలని సూచించారు. విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ రూల్స్‌పై, రోడ్డు సేఫ్టీపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ జాహీద్, కళాశాల ప్రిన్సిపల్ రవీందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 11న ఆర్జీ 2 ఏరియాలో 32వ క్రీడల వార్షికోత్సవం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆర్జీ 2 ఏరియా వారి ఆధ్వర్యంలో 32వ క్రీడా వార్షికోత్సవాన్ని ఈ నెల 11న శనివారం సిఇఆర్ క్లబ్‌లో నిర్వహించనున్నట్లు డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్ తెలిపారు. 2024-25 క్రీడా సంవత్సరంలో నిర్వహించిన క్రీడలలో విజయం సాధించిన క్రీడాకారులకు ముఖ్య అతిథి ఏరియా జిఎం బి.వెంకటయ్య చేతుల మీదుగా బహుమతులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. క్రీడాకారులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అన్నారు.

## 12 న శ్రీరాం నగర్ లో ముగ్గుల పోటీలు

సుల్తానాబాద్ ప్రభాతవార్త:

ఈ నెల 12న పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆదివారం ముగ్గుల పోటీలు ఉదయం10 గంటల నుండి నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు మెంగని రాధ చంద్రశేఖర్ తెలిపారు ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతిగా 1500 నగదు, ద్వితీయ బహుమతిగా వెయ్యి రూపాయలు తృతీయ బహుమతిగా 500 రూపాలు అందించడం జరుగుతుందని పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు ముగ్గుల కలర్లు ఉచితముగా అందించడం జరుగుతుందని రాధ చంద్రశేఖర్ తెలిపారు

# కొత్త భవనంలోకి మారి నా పాత భవనంలోకి వెళ్లడం వెనుక హస్తం ఎవరిదో..?

మల్యాల, ప్రభాతవార్త

ఎవరైనా పాత భవనం శిథిలావస్థకు చేరితే కొత్త భవనం కావాలంటారు,,, కానీ మల్యాల మండల కేంద్రంలో మాత్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిస్థితి అందుకు విరుద్ధంగా మారింద ని చెప్పొచ్చు,, ఇందులో అధికారుల ప్రామేయమా? రాజకీయ జోక్యమా. అన్నది,,,, ప్రస్తుతం మల్యాల లో చర్చ నియాంశంగా మారింది,, మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు సొంతభవనం ఆరేళ్ల క్రితం పునాదులు వేయగా, అప్పటి ఎమ్మెల్యే మారినా,, కొత్త భవనం ప్రారంభం నోచుకోలేదు, చివరికి 2023 అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ జారీ తో హడావుడిగా నిర్మించిన కొత్త భవనాన్ని అప్పటి ప్రజా ప్రతినిధులు ప్రారంభించారు, కానీ తలుపులు తెరుచుకోలేదు, ఈ మధ్య రాష్ట్ర ప్రభుత్వం రోగులకు సత్వ రవైద్య సేవలు విస్తరణలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కొత్తగా నిర్మించబడిన భవనంలో నే వైద్య సేవలు సేవలు అందించాలని డిఎంహెచ్వో మౌఖిక ఆదేశాలు జారీ చేయడంతో గత సోమవారం పాత భవనంలో నిర్వహిస్తున్న ఆసుపత్రిని కొత్త భవనంలోకి మార్చినప్పటికీ, రెండు రోజులకు ఏమైందో ఏమో కానీ మళ్లీ జిల్లా వైద్యాధికారి పాత భవనంలోనే సేవలు అందించాలని





తేల్చడంతో కొత్త భవనం నుండి సామాగ్రిని పాత భవనానికి మార్చి సేవలందించడం మండలంలో చర్చనీయాంశంగా మారింది, కొత్త భవనం నిర్మించి ఏళ్లు గడుస్తున్నా అందులోకి షిఫ్ట్ కాకపోవ్వడ ఆపై జిల్లా కలెక్టర్ ఆదేశాలతో భవనంలోకి సేవలను మార్చి సేవలందిస్తున్న తరుణంలో సడన్ గా ఎవరికి ఏం కల వచ్చిందో కానీ మళ్లీ పాత భవనంలోనే సేవలందించాలని పేర్కొనడంతో గత్యంతర న్న లేక వైద్య సిబ్బంది తిరిగి పాత భవన్లోకి మార్చడం సర్వత్ర విమర్శలకు తావిస్తుంది, ఎన్నో రోగాలతో వచ్చే వారికి వైద్య సేవలు అందించాల్సిన అధికారులు రెండు రోజులకే తమ నిర్ణయాన్ని మార్చుకొని రోజుకో విధమైన ఆదేశాలు జారిచేసి రోగులను అవస్థలు పాలు చేయడం, పాత కొత్త భవనాల మార్పిడి విషయం మండలంలో ఆ బాసు పాలు అవుతున్నారన్న విషయాన్ని గ్రహించలేక పోతున్నారని పలువురు మేధావులు విమర్శిస్తున్నారు,, రోగులకు సేవలు విస్తరించడానికి కోసమే కొత్తగా నిర్మించిన భవనాన్ని తిరిగి పాత భవనంలోకి వెళ్లాల్సిన అవసరం ఏంటి అని కూడా పలువురు బాహటంగా చర్చిస్తున్నారు, ఇందులో ఎవరి హస్తం ఎంతుందో అన్నది కూడా పలువురు చర్చలు పెట్టుకోవడం ఇక్కడ కోసం మెరుపు! కాగా ఈ విషయమై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మోనికను ప్రశ్నించగా ఉన్నతాధికారుల తెలిపిన ఆదేశాల మేరకు విధులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు, కొత్త భవ్నన లో తిరిగి సేవలు అందిస్తారా,,,,,,, దీనికి ముహూర్తం ఎప్పుడు పెడతారా? అని మండల ప్రజలు వేచి చూస్తున్నారు,,

# చొప్పదండి వార్త

## ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలి..

మండల వైద్యాధికారి డాక్టర్ కీర్తన

**చొప్పదండి ప్రభాతవార్త** చొప్పదండి మండలంలోని ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ కీర్తన అన్నారు ఈ మేరకు పట్టణంలోని ప్రాథమికోన్నత ఆసుపత్రిలో ఆరోగ్యం మహిళ కార్యక్రమంలో భాగంగా మాట్లాడా ప్రభుత్వం అన్ని రకాల వైద్య పరీక్షలను నిర్వహించాలని సూచించారని చొప్పదండి ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య పరీక్షలు అందుబాటులో ఉన్నాయని కొన్ని లేని పరీక్షలు ఉంటే కరీంనగర్ ఆసుపత్రికి రిఫర్ చేస్తామని అన్నారు ఆసుపత్రిలో నార్మల్ డెలివరీలు చేస్తున్నామని ఈ సౌకర్యాన్ని గర్భిణి స్త్రీలు వినియోగించుకోవాలని కోరారు ప్రైవేటు ఆసుపత్రులలో వేలకు వేలు ఖర్చు పెట్టుకోకుండా ఇక్కడ నాణ్యమైన వైద్యాన్ని అందిస్తున్నామని కోరారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు ఆరోగ్యమైన పరీక్షల వల్ల మహిళలకు కొన్ని రుగ్మతలను గుర్తించామని క్యాన్సర్ లాంటి వాటిని గుర్తించి వైద్యం కూడా అందించామని వారు కోరుకున్నారని సూచించారు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిహెచ్ఓ వెంకట స్వామి సూపర్వైజర్ శ్రీదేవి పలువురు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

## సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థి దశ నుండి అలవర్చుకోవాలి

గురుకుల జోనల్ అధికారి ప్రత్యూష



**చొప్పదండి ప్రభాతవార్త** విద్యార్థులు విద్యార్థి దశ నుండే సాంస్కృతి సాంప్రదాయాలను అలవర్చుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల సొసైటీ జోనల్ అధికారి ప్రత్యూష అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల కళాశాలను సందర్శించి మాట్లాడారు ఈ సందర్భంగా వంటగదిని వంట దినుసులను కూరగాయలను పరిశీలించారు స్థానిక పరిసరాలను పరిశీలించారు విద్యార్థుల శక్తి సామర్థ్యాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా సంతృప్తిని వ్యక్తం చేశారు అనంతరం గురుకుల కళాశాలలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలలో భాగంగా నిర్వహించిన పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు విద్యార్థులు ఆకర్షణ యంగా వేసిన రంగవల్లులను



తిలకించారు ఈ సందర్భంగా హరిదాసు వేషధారణ తో సంస్కృతి సాంప్రదాయాలను చాటి చెప్పేలా భోగి మంటలను బోనాలను సాంప్రదాయ వంటలను కట్టెల పొయ్యి పై వండి సంస్కృతిని చాటారు విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని సూచించారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఎన్ పద్మజ పలువురు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు

## రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం కృషి..

మండల తహశీల్దార్ పొనగంటి నవీన్ కుమార్



**చొప్పదండి ప్రభాతవార్త** రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం తమ సిబ్బంది అందరమూ కలిసి కృషి చేస్తున్నామని మండల తహశీల్దార్ పొనగంటి నవీన్ కుమార్ అన్నారు ఈ మేరకు ఆయన విలేకరులతో మాట్లాడారు ప్రజావాణి నుండి వచ్చిన దరఖాస్తులు గాని ఫిర్యాదుదారుల నుండి వచ్చిన దరఖాస్తులు గాని పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉన్నామని అన్నారు కోర్టు వివాదాల్లో ఉన్న సమస్యలు మాత్రం తీర్పులు వచ్చిన తర్వాతనే పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు తమ పరిధిలో ఉన్న సమస్యలను సాధ్యమైనంత తొందరగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు సమస్యలపై ప్రభుత్వాన్ని కూడా వెనివెంటనే నివేదికలను అందిస్తున్నామని అన్నారు విద్యార్థుల సర్టిఫికెట్లకు కూడా ఎలాంటి జాప్యం లేకుండా సత్వరం అందిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో నయాబు తహశీల్దార్ వి శ్రీనివాస్ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు మోహన్ రెడ్డి త్రిపాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

## మన నేస్తం హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

మల్యాల, ప్రభాతవార్త



మన నేస్తం హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ద్వారా జిల్లాలో అనేక సేవా కార్యక్రమం చేపడుతున్నామని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు, గురువారం మల్యాల మండలం ముత్యంపేట పరిధిలోని కొండ గట్టుకు చెందిన బొమ్మకంటి రాజా గౌడ్ అనారోగ్యంతో బాధపడగా అతనికి వైద్య ఖర్చుల నిమిత్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేకరించిన రూ ,10 వేల రూపాయలను బాధిత కుటుంబ సభ్యు లకు అందజేశారు, హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ద్వారా ఇప్పటికీ అనేకమంది బాధితులకు సహాయం అందించి నట్లు అంతేకాకుండా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు, ఫౌండేషన్ అధ్యక్షులు కీసర గణేష్ (ఆర్మీ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో లవన్, శ్రీధర్, శ్రీనివాస్, మారుతి, సాయి, చందు, నవీన్, వేణు, భరత్, నరేష్, అంజయ్య ,గౌతం ,మధు మహేష్ రాజేశం పాల్గొన్నారు

## ఆశాలకు సర్వే పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలి

...జెర్రిపోతుల ధనుంజయ గౌడ్

**చండూరు రూరల్,జనవరి9,ప్రభాతవార్త:** ఆశాలకు సర్వే పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలని సిఐటిఇయు చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనుంజయ గౌడ్ అన్నారు.గురువారం తెలంగాణ ఆశావర్కర్స్ యూనియనన (సిఐటియు) ఆధ్వర్యంలో చండూరు మండల వైద్యాధికారి డాక్టర్ రాజుకు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం లెప్రసీ,పల్స్ పోలియో సర్వేలు నిర్వహిస్తున్న వివిద ఎగ్జామ్స్ సెంటర్ల్ దగ్గర డ్యూటీలకు డబ్బులు ఇస్తామని పని చేయించుకొని ఇవ్వకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆరోపించారు.అన్నిరకాల పెండింగ్ డబ్బులు ప్రభుత్వం చెల్లించేవరకు కొత్తగా ఎలాంటి సర్వేలు చెయ్యవద్దని యూనియన్ నిర్ణయించిందని,దాని ప్రకారం అనేక మండలాల్లో సర్వేలు చేయకుండా ఆపామని ఆయన అన్నారు. అధికారులు ఒత్తిడి చేసి ఆశాలను భయభ్రాంతులకు గురి చేసి సర్వేలు చేయాలని చెప్పడం సరికాదని అన్నారు.అధికారులు ప్రభుత్వానికి పెండింగ్ డబ్బులన్నీ చెల్లించాలని కోరకుండా ఆశాలను బెదిరింపులకు పాల్పడవద్దని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కట్ట పద్మ, జ్యోతి, వరలక్ష్మి, లక్ష్మి, సుజాత, రాజేశ్వరి, జయమ్మ, సంతోష, దుర్గ, అనురాధ, లలిత, వెంకటమ్మ, వేదావతి, నాగమణి,భాగ్యలక్ష్మి,విజయ,మాధవి,మరియమ్మ, రేణుక, జయలక్ష్మి, సుజాత, సరిత,సఫియాబేగం,రాణి,స్వప్న,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తాం

...సోనగంటి వేణుగోపాల్

**చింతపల్లి,జనవరి9,ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, పటిష్టతకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం కృషి చేస్తుందని టిపియూఎస్ మండల అధ్యక్షుడు సోనగంటి వేణుగోపాల్ అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం 2025డైరీ,క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం, హక్కులకొరకై పోరాడుతూనే ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, పటిష్టతకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శివకోటి కిరణ్‌కుమార్,టిపియుఎస్ జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ నేలంటి వెంకటేశ్వర్లు, దేవరకొండ డివిజన్ నాయకులు వినోద్,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

వేములవాడ, ప్రభాతవార్త.



సోషల్ మీడియాకు బానిసలవకుండా ప్రతి రోజూ ప్రణాళిక బద్ధంగా చదువుకొని రాబోయే పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని ఇంటర్ బోర్డు పర్యవేక్షణ అధికారిని కె.వసుంధర దేవి విద్యార్థులకు సూచించారు. వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలను గురువారం ఇంటర్ బోర్డు పర్యవేక్షణ అధికారిని గురువారం సందర్శించి తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, జీవితంలో విద్యార్థి దశ చాలా కీలకమైందని, ఈ దశలో మనం ఎంచుకునే మార్గమే మన భవిష్యత్‌ను నిర్దేశిస్తుందని అన్నారు. అనంతరం అధ్యాపకులతో సమావేశాన్ని నిర్వహించారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచుతూ రాబోయే పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని, ప్రభుత్వ కళాశాలల్లో అడ్మిషన్ల సంఖ్య పెంచాలని సూచించారు., ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్ విద్యాధికారి వై.శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్.శరత్ కుమార్, అధ్యాపకులు ఆర్.శేఖర్, వి.జయ భారత రెడ్డి, ఇ.మహేందర్, ఎస్.దేవయ్య, యు.రవీందర్, ఎస్.గోపి, ఎస్.సంతోష్, వి.అంజయ్య, ఎం.మహేందర్ రెడ్డి, జి.అశోక్, ఎం.శ్రీనివాస రావు, లత, మంగమ్మ, అరుణ, స్వప్న, జ్యోతి, దీపిక తదితరులున్నారు.

## గుడి చెరువు, మూల వాగులో మురికి నీరు కలవకుండా ప్రత్యేక ప్రణాళికలు

– త్వరలోనే నెరవేరనున్న భక్తుల, పట్టణ ప్రజల చిరకాల స్వప్నం

– గుడి చెరువులోకి మురుగునీరు కలవకుండా మరో 2 కోట్ల 30 లక్షల నిధులు మంజూరు

**వేములవాడ టౌన్, ప్రభాత వార్త:**
వేములవాడ పట్టణంలోని గుడి చెరువు, మూల వాగులోకి మురికి నీరు కలవకుండా ప్రత్యేక ప్రణాళికలు ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నారు. గతంలో మూలవాగులోకి, గుడి చెరువులోకి నీరు కలవకుండా చేస్తానని ఇచ్చిన హామీ మేరకు వేములవాడ పట్టణంలోని బెడ జంగాల కాలనీ నుండి కట్టు కాలువ మీదిగా న్యూ అర్బన్ కాలనీ వరకు 2 కోట్ల 30 లక్షలతో డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగింది. ఇప్పటికే 2 కోట్ల 90 లక్షలతో న్యూ అర్బన్ కాలనీ నుండి గుడి చెరువులోకి మురుగునీరు కలవకుండా జగిత్యాల బస్టాండు వరకు డ్రైనేజీ నిర్మాణం పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. అలాగే 3 కోట్ల 80 మూల వాగులోకి మురికి నీరు కలవకుండా డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు కావడం జరిగింది. ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ చొరవతో 9 కోట్లతో గుడి చెరువు, మూల వాగు డ్రైనేజీ మళ్లింపు పనులు చురుకుగా సాగుతున్నాయి. డ్రైనేజీ నీటి మళ్లింపుతో మూల వాగు గుడి చెరువులో స్వచ్ఛమైన నీరు నిల్వ ఉండే అవకాశం ఉంది. త్వరలోనే మూలవాగు డ్రైనేజీ నీటి మళ్లింపుకు కూడా శుభం కార్డు పడనుంది. ఆది శ్రీనివాస్ కృషితో పట్టణ ప్రజల, భక్తుల చిరకాల స్వప్నం నెరవేరనుంది.

## రాజన్న ఆలయంలో నేడు ముక్కోటి ఏకాదశి వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త.

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలోనేడు ముక్కోటి ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. ఉదయం 3గంటల నుంచి 3:15 గంటల వరకు మంగళవాయిద్యాలు తర్వాత సుప్రభాతం, ఆలయ శుద్ధి, స్వామివారి ప్రాతఃకాల పూజ జరుపుతారు. అనంతరం ఐదు గంటల పది నిమిషాలకు శ్రీ పార్వతి పరమేశ్వరులు పల్లకి సేవలో ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శన ప్రవేశం ఉంటుంది. తూర్పు ద్వారం వద్ద వేద స్వస్తి వచనములతో ముక్కోటి ఏకాదశి మహోత్సవ విశిష్టతల ప్రవచనాలు నిర్వహిస్తారు. మహాహారతి అనంతరం స్వామివార్లు ఆలయంలోకి ప్రవేశిస్తారు. ఉదయం 6గంటల తర్వాత యథావిధిగా భక్తులను స్వామివారిని దర్శనానికి అనుమతిస్తారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్నందున అభిషేకం టికెట్లను రద్దు చేసి అన్నపూజ దర్శనానికి భక్తులను అనుమతిస్తారు.

## గురుకుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం నర్మా ల ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఎస్సీ ఎస్టీ బీసీ జనరల్ లోని ఖాళీ సీట్ల భర్తీకై దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సృజన గురువారము ఒక ప్రకటనలో తెలిపారు. ఐదవ తరగతితో పాటు 6 7 8 9 తరగతులలో ఖాళీ సీట్ల భర్తీ కోసం ఫిబ్రవరి 1 లోగా ఆన్లైన్లో దర ఖాస్తులు చేసుకోవాలన్నారు. ఫిబ్రవరి 23న ఎంపిక పరీక్ష ఉంటుందన్నారు. ఇట్టి అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నేడు అత్యంత పవిత్రమైన ముక్కోటి ఏకాదశి

మంథని ప్రభాతవార్త :

ప్రతి సంవత్సరం వచ్చే 24 ఏకాదశులలో ముక్కోటి ఏకాదశి ఎంతో పవిత్రమైనది. ఈ రోజున శ్రీమన్నారాయణ స్వామిని ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకుంటే అనంతమైన పుణ్యఫలం లభిస్తుందని శాస్త్రాల్లో చెప్పబడింది. పవిత్ర నది లో స్నానం చేసి నారాయణస్వామిని దర్శించుకోవాలి. భారతీయులు కాంతిని ఆరాధించేటటువంటి వారు. ప్రాఙ్ముఖంగా ప్రయాణించే వారు. దేహంలో ఎప్పుడూ కూడా ఎడమ భాగాన్ని కుడి భాగం నియంత్రిస్తూ ఉంటుంది. వామ భాగం స్త్రీ సంబంధితమైన భాగం. ప్రేమ, పారమార్థిక దృష్టి, లౌకిక సుఖములు, ఆనందములు ఇవన్నీ కూడా ఉత్తర దిక్కాగంలో ఉంటాయి. వీటన్నింటినీ నియంత్రించేది ఎడమ భాగం. అలాగే మన దృష్టి కూడా నిరంతరం ఎడమ వైపుకే ప్రసరిస్తూ ఉంటుంది. ఉత్తరం దిక్కుకు ధనము, సంపద వంటి వాటికి ప్రాముఖ్యత ఉంది.

## ప్రభుత్వ విద్యా సంస్థల్లో కార్పొరేట్ స్థాయి శిక్షణ

**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

రుద్రంగి ప్రభాతవార్త:

రుద్రంగి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో (కెజిబివి) లలో ఐఐటి, జేఈఈ, నీట్ ఆన్లైన్ ఎడ్యుకేషన్ ను రాజన్న సిరిసిల్ల జిల్లాలోని రుద్రంగి కెజిబివిల్లో విద్యార్థినులకు ఐఐటి, జేఈఈ,నీట్ ఆన్లైన్ ఎడ్యుకేషన్ ను ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కలిసి గురువారం లాంఛనంగా ప్రారంభించారు. కేజీబీవీ పాఠశాలకు నూతన రంగులు వేయాల్సిందిగా ఆదేశించారు. విద్యార్థులను ఏమైనా ఇబ్బందులు ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. రుద్రంగిలోని కేజీబీవీ లో ఇప్పటికే ప్రహరీ గోడ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని విప్ చెప్పారు, రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా రాజన్న సిరిసిల్ల జిల్లా లోని 13 కెజిబివి లలో అమలు చేస్తున్నామని వెల్లడించారు. ఐఐటి, జేఈఈ,నీట్,యూజి ఫౌండేషన్ కోర్సులను ఆన్లైన్ కోచింగ్ , లైవ్ క్లాసెస్ చెప్పి, విద్యార్థులకు ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవడానికి అవకాశం, వారంతరాల్లో టెస్టులు నిర్వహిస్తారని అన్నారు .ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి విద్యార్థులకు మెరుగైన వసతులు అందించడమే లక్ష్యంగా ముందుకు పోతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే డైట్ చార్జీలు 40 , కాస్మోటిక్ చార్జీలు 200 పెంచారని గుర్తు చేశారు. రాష్ట్రంలోనే విద్యార్థులందరికీ ఒకే రకమైన నాణ్యమైన రుచికరమైన పౌష్టిక ఆహారం అందించడానికి ఒకే మెను తయారుచేసి అందిస్తున్నామని అన్నారు.ఉపాధ్యాయులు చెప్పేది వింటూ తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముందుకు పోవాలని పిలుపు ఇచ్చారు.ప్రభుత్వం నాణ్యమైన ఉపాధ్యాయులతో విద్యా బోధన చేస్తుందని తెలిపారు. విద్యా రంగానికి పెద్ద పీట వేస్తూ డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలను చేపట్టినని తెలిపారు. శిక్షణ తరగతులు విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలకల తిరుపతి,గ్రామ శాఖ అధ్యక్షుడు మోహన్ రెడ్డి, డిసిసి కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంగ నరసయ్య, మాజీ ఉపసర్పంచ్ బైర గంగ మల్లయ్య, ఇప్ప మహేష్, పల్లి గంగాధర్, గండి నారాయణ, పూదరి మహిపాల్, పుట్కపు మహిపాల్ రెడ్డి, దాసరి గంగర్సా, పిడుగు లచ్చిరెడ్డి, అబిలాష్, పాఠశాలల ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## వేములవాడ వార్త

### మురుగు నీరు కలవకుండా ప్రత్యేక ప్రణాళికలు

– రూ.2కోట్ల 30లక్షల నిధులు మంజూరు

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడలోని గుడి చెరువు, మూల వాగులోకి మురుగు నీరు కలవకుండా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. మూలవాగు, గుడి చెరువులోకి మురుగు నీరు కలవకుండా చర్యలు చేపడతామని గతంలో ఇచ్చిన హామీ మేరకు వేములవాడలోని బెడ జంగాల కాలనీ నుంచి కట్టు కాలువ మీదుగా న్యూ అర్బన్ కాలనీ వరకు రూ.2కోట్ల 30లక్షలతో డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయి. ఇప్పటికే రూ.2కోట్ల 90లక్షలతో న్యూ అర్బన్ కాలనీ నుంచి గుడి చెరువులోకి మురుగు నీరు కలవకుండా జగిత్యాల బస్టాండ్ వరకు డ్రైనేజీ నిర్మాణం పనులు శరవేగంగా కొనసాగుతుండగా, మూల వాగులోకి మురుగు నీరు కలవకుండా డ్రైనేజీ నిర్మాణానికి 3కోట్ల 80లక్షల రూపాయల నిధులు మంజూరు అయ్యాయి. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవతో రూ.9కోట్ల నిధులతో గుడి చెరువు, మూల వాగు డ్రైనేజీ మళ్లీ పనులు చురుకుగా కొనసాగుతున్నాయి.

## మోడల్ స్కూల్‌ను సందర్శించిన ఎబివిపి నాయకులు

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మోడల్ స్కూల్‌ను ఎబివిపి మండల శాఖ నాయకులు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎబివిపి రాష్ట్ర నాయకుడు పూజ్యం కార్తీక్ మాట్లాడారు. మోడల్ స్కూల్‌లో వంట గది లేక గుడిసెలలో వంటలు వండుతున్నారని, కోతుల బెడదతో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మోడల్ స్కూల్‌లో అనేక సమస్యలున్నప్పటికీ ఎంఈఓ, డీఈఓ, కలెక్టర్, ప్రభుత్వ విప్, ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా మోడల్ స్కూల్‌లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా విద్యా శాఖకు మంత్రిని నియమించాలని అన్నారు. లేని పక్షంలో ఎబివిపి ఆధ్వర్యంలో విద్యార్థి ఉద్యమం కొనరావుపేట మండలం నుంచే మొదలవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గణేష్, చరణ్, శ్రీనివాస్ తదితరులున్నారు.

## మోకాపై లేని వారికి పట్టా పాసు బుక్కులు రద్దు చేయాలి

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండల కేంద్రంలో గల సర్వే నెంబర్ 316లో ఖాస్తు కబ్జాలో లేని వారి పేరుద మీద పట్టా పాస్ బుక్కులు ఇచ్చారని మాందాల శ్రీనివాస్, గొట్టె శంకర్ అన్నారు. ఈ మేరకు తహశీల్దార్‌కు గురువారం వారు వినతి పత్రాన్ని సమర్పించారు. గత 50 సంవత్సరాల నుంచి తాము ఆ భూమి వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నామని, పాత పట్టా పాస్ బుక్కులు ఉన్నప్పటికీ తమ భూములు మాన్యువల్‌లో నమోదు చేసి, ఎవరైతే ఖాస్తు కబ్జాలో ఉన్న వారిని గుర్తించి మోకాపై లేని వారి పట్టా పాస్ బుక్కులు రద్దు చేసి, ఉన్న వారికి పట్టా పాస్ బుక్కులు ఇపి ్పంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యపై రెండు సార్లు కలెక్టర్‌కు ప్రజావాణిలో వినతి ఇవ్వడం జరిగిందని, ఇప్పటికైనా స్పందించి చర్య తీసుకోవాలని వారు

# రైతుల పొలాలకు దారి లేకుండా సింగరేణి సంస్థ ఫెన్సింగ్

## ఆర్డీవోకు వినతి పత్రం అందజేసిన రైతులు, ప్రజా సంఘాల నాయకులు

మంథనిరూరల్ ప్రభాతవార్త :



మంథనిమండలంలోని బిట్టుపల్లి శివారులో 372సర్వే నంబర్ లోని దాదాపు 250 ఎకరాలు 47 సర్వే నంబర్ లోని 30 ఎకరాల ప్రభుత్వ భూమిని సింగరేణి సంస్థ తీసుకొని రచ్చపల్లి, అడ్యాల, సిద్దపల్లి, అక్కేపల్లి,గ్రామాలు సింగరేణిలో పోగా భూ నిర్వాసితుల కింద బిట్టుపల్లి శివారులోని భూములను కొనుగోలు చేసి గ్రామాలకు ఇండ్ల ప్లాట్లు ఇచ్చినారు. మిగతా ఖాళీ స్థలంలో సింగరేణి సంస్థ చెట్లను నాటి బార్డర్ వేసి సిమెంటు పోల్లతో పెన్సింగ్ వేస్తున్నారు. క్రింది పొలాలకు వెళ్లడానికి దారి లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. సింగరేణి అధికారులను అడగగా మేము కొనుగోలు చేసిన భూముల్లో చుట్టూ ఫెన్సింగ్ వేసుకుంటున్నామని మీ భూముల దారితో మాకు ఎలాంటి సంబంధం లేదని చెప్తున్నారని రైతులు ఆవేదం వ్యక్తం చేస్తున్నారు. గురువారం ఆర్డీవోకు రైతులు ప్రజాసంఘాల నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ సింగరేణి సంస్థకు రైతుల భూముల ఇచ్చి రైతులకు దారి లేదు అనడం విడ్డూరమని సింగరేణి సంస్థ ఆలోచించి రైతులకు దారి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సింగరేణి అధికారులు రైతు సమస్యలను దృష్టిలో ఉంచుకొని దారి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, కెవిపిఎస్ నాయకులు మంథని లింగయ్య, రైతులు ముత్తినేని పోచయ్య, మాధవరావు సతీష్, పసునూటి కనుకయ్య, రాయినేని శివరాంజన్, ఆకుల శ్రీకాంత్, పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న అక్రమ కట్టడంపై చర్యలు తీసుకోవాలి

మంథని ప్రభాతవార్త:



మంథని పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ముందు సర్వే నెంబర్ 1013 లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న అక్రమ కటడంపై హైకోర్టు రిట్ పిటిషన్ నెం. 41697/2022 16.11.2022 నందు ఉత్తర్వులు ఇచ్చారని ,ఈ యొక్క ఉత్తర్వులను గౌరవించకుండా వొల్లాల నవ్య తండ్రి సత్యనారాయణ అక్రమ నిర్మాణం మరల మొదలు పెడుతున్నారని మంథని పట్టణానికి చెందిన మేడగోని శ్రీనివాస్ గౌడ్ గురువారం మంథని మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేశాడు. కావున ఇట్టి అక్రమ నిర్మాణం మీద హైకోర్టు ఇచ్చిన తీర్పు అమలు చేయాలని మున్సిపల్ కమిషనర్ను కోరారు. ఫిర్యాదు చేసినా రెండవ అంతస్తు పైన గాని, సెట్ బ్యాక్ గాని ఇప్పటి వరకు దానిని కూల్చలేదని, . హైకోర్టు ఉత్తర్వులు జారీ జారీ చేసిన మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఇప్పటికైన హైకోర్టు సూచన మేరకు సెట్ బ్యాక్ మీద, రెండవ అంతస్తు పైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.

## సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 పైన త్రీడి ఆర్ట్ త్రీడీ ఆర్టిస్ట్ ఆర్ కృష్ణను అభినందించిన ఏసీపీ మడత రమేష్

మంథని ప్రభాతవార్త:



సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్న క్రమంలో భారత ప్రభుత్వం మనల్ని అప్రమత్తం చేయడానికి ఈమధ్య ప్రవేశపెట్టిన కాలర్ ట్యూన్ లో చెప్పబడే టోల్ ఫ్రీ నెంబర్ 1930 పైన ప్రముఖ అంతర్జాతీయ త్రీడీ ఆర్టిస్ట్ ఎస్ ఎస్ ఆర్ కృష్ణ వేసిన త్రీడీ ఆర్ట్ ని చూసి రామగుండం ఏసీపీ మడత రమేష్ ప్రత్యేకంగా అభినందించారు. సైబర్ నేరగాళ్లు ఫోన్ ద్వారా గానీ, మెసేజ్ ద్వారా గానీ, లింక్ ద్వారా గాని మోసపోయి చాలామంది ఇబ్బంది పడ్తున్నారు. ఇలా మోసపోకుండా జాగ్రత్తగా ఉండాలనీ, ఏదైనా మోసం జరిగినట్టు అనిపిస్తే వెంటనే 1930 కి ఫోన్ చేయాలని భారత ప్రభుత్వం హెచ్చరిస్తుంది. విన్నదానికన్న , చూసినదాని ప్రభావం ఎక్కువ ఉంటుందనీ, ప్రజల్లో అవగాహన తీసుకురావడానికి కృష్ణ చేస్తున్న ప్రయత్నాన్ని రామగుండం ఏసీపీ మడత రమేష్ ప్రత్యేకంగా అభినందించారు. కళ కేవలం వినోదానికి మాత్రమే కాకుండా సమాజంలో ముఖ్యమైన విషయాల కోసం కూడా ఉపయోగపడుతుందని కృష్ణ అభిప్రాయపడ్డారు. త్రీడీ ఆర్ట్ ద్వారా సమాజంలో అవగాహన తెచ్చే చాలా విషయాల పైన దాదాపు 20 నిమిషాల పాటు ఏసీపీ త్రీడి ఆర్టిస్ట్ కృష్ణ, ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గ్రహీత ఖాజా మొయినుద్దీన్ చర్చించుకున్నారు. త్రీడీ ఆర్ట్ కి ఆకర్షితులైన కార్యాలయ సిబ్బంది ఆసక్తిగా ఫోటోలు దిగారు.

## టిఆర్ఎస్ (డి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖనికి చెందిన ఉద్యమ నేత తోడేటి శంకర్ గౌడ్ టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి తెలంగాణ రక్షణ సమితి (డెమొక్రటిక్) (టిఆర్ఎస్(డి)) పార్టీలో చేరారు. టిఆర్ఎస్(డి)లో చేరిన ఉద్యమ నేత తోడేటి శంకర్ గౌడ్ను పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నరాల సత్యనారాయణ సాదారంగా ఆహ్వానించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్ఛార్జిగా నియమించారు. తనను టిఆర్ఎస్ (డి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్ఛార్జిగా నియమించినందుకు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు

## ప్రతి ఎకరాకు నీరందిస్తాం

-ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

గొల్లపల్లి ప్రభాతవార్త :



ప్రతి ఎకరాకు నీరు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గొల్లపల్లి మండలంలోని రంగధాముని పల్లి గ్రామంలో గల చెరువును గురువారం ఇరిగేషన్ అధికారుల తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గం లోని గొల్లపల్లి, వెల్గటూర్ పెగడపల్లి మండలాలలోని 20 గ్రామాలకు చెందిన 700 ఎకరాలకు అయకట్టు రైతులు రంగనాథపల్లి చెరువు పై ఆధారపడి సాగు చేసుకోవడం జరుగుతుందని నియోజకవర్గానికి మేడారం రిజర్వాయర్, రంగధాముని పల్లి చెరువు గుండెకాయ లాంటివని అన్నారు. రైతులకు చివరి ఆయకట్టుకు ప్రతి ఎకరాకు నీరందిస్తామని రైతులు ఆందోళన చెందవద్దని రైతు సంక్షేమమే ప్రభుత్వ చేయమన్నారు. గత ప్రభుత్వ పాలకుల వల్లే నేడు రైతులకు ఇలాంటి దుస్థితి వచ్చిందని తలాపున గోదావరి ఉన్న వాటిని వినియోగించుకోలేని స్థితిలో గత పాలకులు ఉన్నారని ఇక్కడ ఉన్న నీటిని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న నోరు మెదపలేదని వారు కమిషన్ల కోసమే పని చేశారన్నారు. రంగధాముని పల్లె చెరువును రిజర్వాయర్గా మార్చి రైతులకు సాగు నీరు అందించాలన్న ఆలోచన గత పాలకులు ఎప్పుడూ చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దారు వరదన్,ఇరిగేషన్ డి ఇ రమేష్, ఏ ఇ సురేష్, వర్క్ ఇన్స్పెక్టర్ సదానందం,లష్కర్ రాజమౌళి, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, గొల్లపెల్లి ,పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, శైలేందర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి గుర్రం మల్లారెడ్డి,జెల్ల అనిల్ యాదవ్, కాశ గంగాధర్,పెద్దూరి శంకరయ్య,అల్లూరి సత్యనారాయణరెడ్డి,గుంటుకుల మహేందర్,వేములవాడ రాజు,జక్కుల మల్లేశం, నేరెళ్ల మహేష్,రేవెళ్ల లింగన్న,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## టిపిటిఎఫ్ కొత్త డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

కమలాపూర్, ప్రభాత వార్త:

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) 2025కి సంబంధించిన కొత్త డైరీని, క్యాలెండర్‌ను కమ లాపూర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బత్తిని శ్రీరామ్ ఆంజనేయులు, రాష్ట్ర కౌన్సిలర్ ముత్యాల రఘుపతి, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ప్రభుత్వం ఉపాధ్యాయులపై నాన్‌కడమిక్ పనుల భారం మోపిందని, దీని వల్ల విద్యా నాణ్యతపై ప్రభావం చూపుతోందని ఆంజనేయులు విమర్శించారు. ఉపాధ్యాయులను అటువంటి పనుల నుండి మినహాయించాలని, బోధనపై దృష్టి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని రఘుపతి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మీసా రాజ మల్లయ్య, శ్రీధర్, వాణి, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రగిరి లక్ష్మయ్య, జిల్లా కార్యదర్శి గొడిశాల రమేష్, జిల్లా నాయకులు బైరోజు వెంకటేశ్వర్లు, గుమ్మడి ప్రసాద్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఉజ్జెత్తుల రాజు, లకుం భాస్కర్, మండల బాధ్యులు నిగ్గుల బిక్షపతి, రాములు, శివ ప్రసాద్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త



## వార్త దిన పత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లిజిల్లాబ్యూరో ప్రభాతవార్త:



పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ తెలుగు వార్త దిన పత్రిక 2025 క్యాలెండర్ ను గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా వెలికితీస్తూ అనేక అవినీతి కుంభకోణాలను వెలికి తీసిన చరిత్ర వార్త దినపత్రికకు ఉంది అన్నారు. ఇదే స్ఫూర్తితో వార్త దినపత్రిక ముందుకు వెళుతూ అందరి మన్నలను అందుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి బ్యూరో ఇన్చార్జ్ గడ్డం రవీందర్, మంథని ఆర్సి ఇంచార్జ్, కొమురోజు చంద్రమోహన్, గోదావరిఖని ఆర్సి ఇంచార్జ్ శ్రీనివాస్, వార్త రిపోర్టర్లు అక్కల నారాయణ, యాదగిరి, అనంతరెడ్డి, భాస్కర్, రమేష్, శంకర్, ప్రదీప్, శ్రీనివాస్, పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత మాసోత్సవాలు

మంథనిరూరల్ ప్రభాతవార్త :



జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని మంథని డిపో లో మైంటెనెన్సు డే నిర్వహించారు. డిపో మేనేజర్ శ్రవణ్ కుమార్ మైంటెనెన్సు సిబ్బందిని ఉద్దేశించి బస్సులను స్టీరింగ్ బ్రేక్ విషయంలో లోపములు లేకుండా తగు జాగ్రత్తలను తీసుకొని నిర్వహించాలని దీని ద్వారా ఆక్సిడెంట్ లను నివారించ వచ్చని తెలియజేసారు.మెరుగైన సేవలను అందించిన ఆర్ రమేష్, మెకానిక్ కె సంపత్, శ్రామికులను సన్మానించారు. మంథని డిపో గత 2 సంవత్సరాలుగా ఆక్సిడెంట్ ఫ్రీ డిపో గా గుర్తించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఏంజెల్, ఆఫీస్ సూపరిడెంట్ ఎల్ఆర్ రెడ్డి, ఎల్ హెచ్ శ్రీనివాస్, హెడ్ కాన్స్టేబుల్ వెంకటేశ్వర్లు, ఏ డి సి లు, మైంటెనెన్సు సిబ్బంది పాల్గొన్నారు.

## మంథని మండల బీజేపీ అధ్యక్షుడిగా విరబోయిన రాజేందర్ ఏకగ్రీవ ఎన్నిక

మంథనిరూరల్ ప్రభాతవార్త :



బీజేపీ పార్టీ ఇటీవల సభ్యత్వ బలోపేతంకై నమోదు కార్యక్రమలు నిర్వహిం చడంతో పాటు పార్టీ సంస్థాగత ఎన్నికలకు శ్రీకారం చుట్టింది ఇటీవల మండల అధ్యక్ష పదవులకు జిల్లా కేంద్రంలో నామినేషన్ స్వీకరిం చింది. గురువారం రాష్ట్ర పార్టీ ఆదే శాల మేరకు బీజేపీ జిల్లా ఎన్నికల అధికారి అయ్యన్న భూమయ్య మండల అధ్యక్షులను ప్రకటిస్తూ మంథని మండల బీజేపీ అధ్యక్షుడుగా విరబోయిన రాజేందర్ ని ప్రకటించడం జరిగింది ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అవకాశం ఇస్తూ నానియామకానికి సహకరించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ రావు,జిల్లా అధ్యక్షుడు సునీల్ రెడ్డి, జిల్లా ఎన్నికల అధికారి అయ్యన్న భూమయ్య, జిల్లా ప్రాబరి అరుముల్ల పోశం లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి మరింత కష్టపడతానని అన్నారు.

# సమీకృత దాణాతో పాల దిగుబడి పెంపు

జిల్లా పశు వైద్యాధికారి మనోహర్

పెగడపల్లి, ప్రభాతవార్త:



పశువులకు సమీకృత దాణాతో పాల దిగుబడి పెరుగుతుందని జిల్లా పశు వైద్యాధికారి మనోహర్ పేర్కొన్నారు. మండలంలోని బత్కేపల్లి గ్రామంలో మెగా పశు వైద్య శిబిరాన్ని పశుగణాభివృద్ధి సంస్థ కరీంనగర్,పశు వైద్య ,పశు సంవర్ధక శాఖ సంయుక్తంగా గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా శిబిరంలో 184 పశువులకు చూడి గర్భనిర్ధారణ పరీక్షలు,కట్టు నిల్వకపోవడం సమస్య లకు,గర్భకోశ సంబంధిత వ్యాధులకు చికిత్స ,కట్టుకు రాని పెయ్య లకు పరీక్షలు,వివిధ రకాల వ్యాధులకు చికిత్స, దూడలకు నట్టల నివారణ మందులు ఇచ్చారు. రైతులకు సబ్సిడీ ధరలో పశుగ్రాస విత్తనాల పంపిణీ చేశారు. జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ మనోహర్ గారు మాట్లాడుతు పాడి పశువులు సంవత్సరం ఒక ఈత ఈనితే పాడిపెంపకం లాభదాయకమని, సమీకృత దాణా వాడితే పాల దిగుబడి పెరుగుతుందని, ఆరోగ్యం గా ఉండి సరైన సమయానికి చూలు కడుతుంది అని తెలియజేసారు కరీంనగర్ పశుగణాభివృద్ధి సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రెడ్డి మాట్లా డుతూ ఆడ దూడలు పుట్టే విధంగా సెక్సడ్ సెమెన్ రూ.250 లకు అందుబాటులో వుంది అని, దానిని వినియోగించుకోవాలని, ఖనిజ లవణ మిశ్రమం ఆవశ్యకత గురించి తెలియ జేసారు . జగిత్యాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ నరేష్ మాట్లాడుతూ పాడి రైతులకు పశు పోషణ, పశుగ్రాశ పెంపకం ఉపయోగాలు ,అధిక పాల దిగుబడి రావడానికి అనుసరించాల్సిన యజమాన్య పద్ధతుల గురించి అవగాహన కల్పించారు. అధిక పాల దిగుబడి పొందుతున్న పాడి రైతు లను గుర్తించి సన్మానించి ప్రోత్సాహకంగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెగడపల్లి మండల వెటర్నరీ డాక్టర్ లింగాల హేమలత, ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి ,వివిధ మండలాల వెటర్నరీ డాక్టర్ లు కిరణ్ రెడ్డి, కమలాకర్, రాజేందర్ రెడ్డి, అచ్చే శ్రీనివాస్, రాజ్ కుమార్, వేణుగోపాల్, రాకేష్ , సహాయక సిబ్బంది వెటర్నరీ అసిస్టెంట్ లు మతీన్ ,సంతోష్, గోపాలమిత్ర సూపర్వైజర్ షాదుల్ల,గోపాల మిత్రలు జానీ పాషా ,నర్సయ్య, శంకరయ్య, అంజయ్య, శ్రీకాంత్, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత ఐక్య వేదిక జిల్లా యూత్ అధ్యక్షులుగా లక్ష్మీనారాయణ

పెగడపల్లి, ప్రభాతవార్త:



తెలంగాణ చేనేత ఐక్యవేదిక జగిత్యాల జిల్లా యూత్ అధ్యక్షులుగా పెగడపల్లి మండలం ఏడు మోటాలపల్లి గ్రామానికి చెందిన సాంబారి లక్ష్మి నారాయణను నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులుగా నియమితులైన లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన రాష్ట్ర క్రమ శిక్షణ సంఘ అధ్యక్షులు గాజుల గంగామల్లేశం , జిల్లా అధ్యక్షులు సిరిసిల్ల సురేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు. నియామాక పత్రాన్ని పద్మశాలి సంఘం మండల సంయుక్త కార్యదర్శి బొగ గంగాధర్, కోశాధికారి భోగ గోపి కృష్ణ, చంద్రశేఖర్ తదితరులు అందించారు.

## రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన మోడల్ స్కూల్ విద్యార్థిని

గొల్లపల్లి ప్రభాతవార్త :



రాష్ట్రస్థాయిలో బయలాజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభ పోటీల్లో రెండవ స్థానం సాధించిన గొల్లపల్లి మోడల్ స్కూల్ విద్యార్థిని.పదవ తరగతి చదువుతున్న ఎనగందుల వర్షిని రాష్ట్ర స్థాయి బయాలజికల్ సైన్స్ ప్రతిభ పరీక్షలో ప్రతిభ కనబరిచి రెండవ స్థానం సాధించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్యప్రసాద్, డి ఇ వో రాము వర్షినిని అభినందించారు ఏకాగ్రతతో చదివి పదవ తరగతి ఫలితాలలో మంచిర్యాంకు సాధించాలని కలెక్టర్ సూచించారు.అభినందించిన వారిలో జిల్లా బయాలజీ సైన్స్ ఫోరం అధ్యక్షులు రాజగోపాల్ ప్రధాన కార్యదర్శి తిరుపతి విద్యార్థిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ రాము నాయక్ మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు సుంకరి రవి ,వైస్ ప్రిన్సిపల్ తిరుపతి బయాలజీ టీచర్ దయాకర్ రెడ్డి, జిల్లా సెక్టోరల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనంపై అరుణాచల యాత్రకు

గొల్లపల్లి ప్రభాతవార్త :

దక్షిణ భారతం తమిళనాడు రాష్ట్రంలోని ప్రముఖ పంచభూత లింగా క్షేత్రాలలో ఒకటైన అరుణాచలం పుణ్యక్షేత్రాన్ని దర్శించడానికి గొల్లపల్లి మండలంలోని తిరుమలపూర్ గ్రామానికి చెంది నవోల్లాల శివ గణేష్ ద్విచక్ర వాహనంపై తరలి వెళ్లారు. మండల కేంద్రంలోని శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి ఆలయం నుండి శివ గణేష్ ను అర్చకులు తిరునహరి సత్యనారాయణ ఆశీర్వచనం చేసి పంపించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ ప్రముఖ పుణ్య క్షేత్రాలైన కేదార్నాథ్ ,బద్రీనాథ్, కాశి క్షేత్రాలను దర్శించడానికి ద్విచక్రహనంపై వెళ్లానని లోక కళ్యాణం కోసం ఈ యాత్రను చేస్తున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులు కుంభార్ కార్ అరుణ్, గౌరవ అధ్యక్షులు తిరునహరి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ,ఆవుల వెంకటేష్, పట్టణ అధ్యక్షులు అంకం సతీష్, బజరంగ్దళ్ కన్వీనర్ వేల్పుల రాము, గురు శంకర్ తదితరులు పాల్గొన్నారు



## ప్రభుత్వ పాఠశాలలో పూర్వ విద్యార్థులు సీసీ కెమెరా ఏర్పాటు

బుగ్గారం ప్రభాతవార్త 9 జనవరి:



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998నుండి1999 సంవత్సరం 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు సీసీ కెమెరాల తోపాటు నెట్ కలెక్షన్ వైఫై ఏర్పాటు చేయాగ ఎస్ఎస్ శ్రీధర్ రెడ్డి సిసి కెమెరాలను ప్రారంభించారు అంతేకాకుండా రోడ్డు భద్రత మాస వారోత్సవాల్లో భాగంగా ఎస్సై శ్రీధర్ రెడ్డి స్కూలు పిల్లలతో రోడ్డు భద్రత అవగాహన కల్పించారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాల ఆవరణ పూర్తి స్థాయిలో సీసీ కెమెరాల పరిరక్షణలో ఉంటుందని విద్యార్థిని విద్యార్థులు గమనించాలని క్రమశిక్షణతో ఉండాలని ప్రతిదీ సీసీ కెమెరాలలో రికార్డు కావడం జరుగుతుందని గమనించి జాగ్రత్తగా ఉండాలని అన్నారు రోడ్డు భద్రత విషయంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ 18 సంవత్సరాలు లోపు విద్యార్థులు వాహనాలు నడప రాదని హెల్మెట్ తప్పనిసరి ధరించాలని అన్నారు అతివేగంగా ప్రయాణం మంచిది కాదని సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదని తెలిపారు నేటి యువత రోడ్డు భద్రత నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని సూచించి మీపై తల్లిదండ్రులు కన్న కలలను నిజం చేయాలని ఉన్నత స్థానాలకు ఎదగాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు కార్యక్రమంలో పాటశాల హెచ్ఎం మోహన్ రెడ్డి విలేజ్ ఆఫీసర్ ప్రవీణ్ పూర్వ విద్యార్థులు ఎండి అబ్దుల్ రహమాన్ సింహరాజు శ్రీనివాస్ చారి కొత్తపెల్లి గంగాధర్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## వ్యవసాయ క్షేత్ర, సందర్శనలో శాస్త్ర వేత్తలు, రైతులకు తగు సూచనలు చేసిన అధికారులు

ఎండపల్లి ,ప్రభాతవార్త:



మండలంలోని వివిధ గ్రామాల్లో, ఎరువాక కేంద్రం దాట్సి ,కరీంనగర్ నుండి వచ్చిన శాస్త్ర వేత్తలు, ,ఆయిల్ పామ్ పంటలు క్షేత్ర సందర్శనలు చేసారు, ఈ సందర్భంగా రైతులకు సాగు గురించి తగు సూచనలు వివరిస్తూ,రైతులు సంప్రదాయ పంటలకు బదులుగా అధిక లాభాలు అందించే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని అందులో ఆయిల్ పామ్ సాగు వల్ల రైతులు,అధిక దిగుబడులు పొంద వచ్చని. ఆయిల్ పామ్ వల్ల కలిగే లాభాలు గురించి రైతులకు పూర్తి స్థాయిలో,అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమం లో వెల్గటూర్, ఎండపల్లి మండలాల వ్యవసాయ అధికారులు సాయి కిరణ్, మహేష్ అలాగే శాస్త్రవేత్తలు రాజేంద్ర ప్రసాద్, మదన్ మోహన్,వెంకట రమణ ,వ్యవసాయ విస్తరణ అధికారులు సందీప్,మోనిక, ఫిరదోస్,లావణ్య,స్రవంతి , గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## పంప్ హౌస్ నీటిని తక్షణమే విడుదల చేయాలి

సాగునీటికి శాశ్వత పరిష్కారం చూపించాలి

ఎండపల్లి ,ప్రభాతవార్త:



మండలంలో కాలువ నీటిపై ఆధారపడి వ్యవసాయం సాగించే ముంజంపల్లి, మారేడుపల్లి,ఉండేడ గ్రామాల రైతులకు పంటల సాగు కోసం తక్షణమే వేమునూరు పంప్ హౌస్ నీటిని విడుదల చేయాలని బిజెపి ధర్మపురి నియోజకవర్గ కన్వీనర్ కొమ్ము రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కెనాల్ నీటిని విడుదల చేయాలని కోరుతూ పార్టీ నాయకులు గ్రామ రైతులతో కలిసి రాజారంపల్లి గోదావరిఖని రహదారిపై ఉండే డ కూడలి వద్ద ధ నిరసన వ్యక్తం చేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలువ నీటిపై ఆధారపడి వ్యవసాయం చేసే మూడు గ్రామాల రైతులు ప్రతి సంవత్సరం సాగు నీటి కోసం ఎదురుచూసే పరిస్థితి ఉందని గత ప్రభుత్వం రైతులను పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వంలో నైనా సాగు నీటికి శాశ్వత పరిష్కారం చూపించాలని వారు సూచించారు,ముంజంపల్లి గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ బత్తుల సురేష్,బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు గంధం నారాయణ,గుండ్ర రాజేందర్ , రైతులు కోట నరేష్ కోట మల్లేశం,లక్కాకుల మనోహర్ ఎర్రం రాజయ్య బొమ్మగాని కనకయ్య, మల్యాల బాపు, పందిరి లచ్చయ్య అజయ్ గంట తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

-జిల్లా పంచాయతీ అధికారి రఘువరన్

పెగడపల్లి, ప్రభాతవార్త:



పారిశుద్ధ్య నిర్వహణ విషయంలో, మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై చర్యలు తీసుకుంటామని జిల్లా పంచాయతీ అధికారి రఘువరన్ పేర్కొన్నారు. మండలంలోని రాములపల్లి, వెంగలాయిపేట గ్రామాల్లో గురువారం నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డ్ లను, కాంపోస్టు షెడ్లను, వైకుంఠధామాలను అధికారులతో కలిసి డిపిఓ రఘువరన్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఈజీఎస్ పనులను మార్చి నెలలోపు పూర్తి చేయాలని ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఏపీవో అనిల్, టి ఏ లు రాజేశం, నాని, పంచా యతీ కార్యదర్శులు కిరణ్ బాబు, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మాఘ అమావాస్య జాతర ఆధ్యాత్మిక శోభతో ఘనంగా నిర్వహించేందుకు చర్యలు

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**- జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం**

కొనరావుపేట, ప్రభాతవార్త.

మాఘ అమావాస్య జాతరను ఆధ్యాత్మిక శోభతో ఘనంగా నిర్వహించేందుకు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కొనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దత్త దేవాలయం శ్రీ సీతారామ స్వామి దేవస్థానంలో మాఘ అమావాస్య జాతర సమన్వయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ నెల 29న మాఘ అమావాస్య జాతర వేడుకలను అత్యంత వైభవోపేతంగా వేములవాడలో నిర్వహించేందుకు చేస్తున్న ఏర్పాట్లను ఆయన శాఖల వారీగా రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా అంగరంగ వైభవంగా నిర్వహించే మాఘ అమావాస్య జాతర ఆధ్యాత్మికంగా, దైవికంగా నిబంధనలు పాటిస్తూ ఎక్కడ ఎలాంటి లోపాలు జరగకుండా నిర్వహించాలని సూచించారు. జాతరను వైభవోపేతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. జాతర ఉత్సవాలకు 50వేల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఆ స్థాయిలో మనం జాతర ఏర్పాట్లు చేయాలని అన్నారు. జాతరకు వచ్చే భక్తులకు నీడ, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం పెంపొందించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని అన్నారు. జాతర సందర్భంగా వచ్చే భక్తులకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ఎక్కడికక్కడ చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆలయ పరిసరాలలో అపరిశుభ్రత కాకుండా పారిశుద్ధ్య సిబ్బంది విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. ఆధ్యాత్మిక శోభ సంతరించేలా ఆలయ పరిసాల్లో చలువ పందిళ్ల వేయాలని తెలిపారు. ఆలయ ప్రాంగణంలో నూతనంగా కల్యాణ మండపం నిర్మాణానికి ప్రతిపాదన



సిద్ధాంతం చేయాలని, అలాగే 50వేల లీటర్ల ట్యాంక్ నిర్మాణం చేపడుతామని పేర్కొన్నారు. ఘాట్ రోడ్డు నిర్మాణం పూర్తి కాకపోవడంతో వెంటనే కాంట్రాక్టు రద్దు చేసి నూతనంగా టెండర్లకు పిలవాలని తెలిపారు. ఇప్పటికైనా వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేశామని, రాజకీయాలకు అతీతంగా అన్ని రంగాల్లో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎసిపి శేషాద్రి రెడ్డి, మార్కెట్ చైర్మన్ ఎల్లయ్య, తహశీల్దార్ విజయ ప్రకాష్, ఎంపిడిఓ శంకర్, సిఐ వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ ప్రభాకర్, ఈవో, మార్కెట్ డైరెక్టర్లు తదితరులున్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రపంచ వేదికపై ప్రసంగించాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రపంచ వేదికపై తమ ఉపన్యాసాలను ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆకాంక్షించారు. గన్నేరువరం మండలం జంగపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో "టెడ్ ఎడ్ స్టూడెంట్స్ టాక్స్ క్లబ్" ను, విద్యార్థుల అవగాహన కోసం ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ ని గురువారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ జంగపల్లి ప్రభుత్వ పాఠశాల టెడ్ ఎడ్ కోచింగ్ కోసం గుర్తింపు పొందిన రాష్ట్రంలోనే ఏకైక ప్రభుత్వ పాఠశాల అని చెప్పారు. ఈ గుర్తింపు వెనుక ఎంతోమంది ప్రభుత్వ ఉపాధ్యాయుల కృషి ఉందని తెలిపారు. ఈ శిక్షణ ప్రభుత్వ విద్యార్థులకు భవిష్యత్తులో మంచి మార్గం చూపుతుందన్నారు. విద్యార్థులంతా టెడ్ ఎడ్ లో పాల్గొనాలని సూచించారు. ఉపాధి, ఉద్యోగ సాధనకు భావవ్యక్తీకరణ చాలా ముఖ్యమన్నారు. టెడ్ వేదికపై ప్రభుత్వ విద్యార్థి సత్తా చాటి మిగతా విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలన్నారు. భవిష్యత్తులో జరగబోయే పోటీలకు మరింతమంది ముందుకు వస్తారని సూచించారు. ఆత్మవిశ్వాసంతో, శ్రద్ధతో ఏదైనా సాధ్యమేనని తెలిపారు. టెడ్ ఎడ్ లో పాల్గొనేందుకు ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించాలని అన్నారు. విద్యార్థుల్లో ప్రేరణ పెంపొందించే సిని మాలను చూపించాలన్నారు. ఆ సినిమాపై విద్యార్థుల అభిప్రాయాన్ని పేపర్ పై రాయించాలని సూచించారు. ఈ సందర్భంగా జంగపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రత్యేకతలను సూచించే పిపిటిని కలెక్టర్ తిలకించారు. మత్తు పదార్థాలు, స్నేహిత, నషా ముక్త భారత్, కుక్కకాటు జాగ్రత్తలు, కిచెన్ గార్డెన్, ఫోక్సో చట్టం వంటి వాటిపై విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. రామ్ చరణ్ అనే విద్యార్థి గీసిన కలెక్టర్ చిత్రపటాన్ని కలెక్టర్ కు అందజేశారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. వంటగదిని, వంట పాత్రలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, మండల విద్యాధికారి రామయ్య, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు కే.శారద పాల్గొన్నారు.

# చలి.. పులి.. గజగజ...

**ఐదు రోజులు తస్మాత్ జాగ్రత్త..**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

అసలే.. చలికాలం ఆపై మార్గశిర పుష్యమాసం కావడంతో, సూర్యుడు సౌరమానం ప్రకారంగా ఈ ధనుర్మాస పర్వదినాలలో ఆలస్యంగా ఉదయిస్తాడు. సాయంత్రం వేళ త్వరగా అస్తమిస్తూ ఉంటాడు. మారుతున్న వాతావరణ మార్పులలో, తెలంగాణ ప్రాంతంలో వాతావరణంలో ఒక్కసారిగా అనేక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. గత నాలుగు రోజులుగా రాష్ట్రంలో చలి తీవ్రత పెరుగుతుండడం, తెలంగాణ ఉత్తరాది ప్రాంతంలో పొగమంచు కమ్ముకోవడంతో, చలి తీవ్రత మనుషులతో పాటు.. పక్షుపక్షదాలను అనేక జీవరాసులను చలి.. పులి.. గజగజ లాడిస్తున్నది. రాష్ట్ర వాతావరణ శాఖ వెల్లడించిన విధంగా రానున్న ఐదు రోజులు చలి తీవ్రత మరింత తీవ్రంగా ఉంటుందని వాతావరణ నిపుణులు వెల్లడిస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఆదిలాబాద్, కొమురం భీం, సంగారెడ్డి జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేయగా, కరీంనగర్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, వరంగల్, నిజామాబాద్, ఉత్తరాది జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. పలు జిల్లాలలో ఇప్పటికే కనిష్ఠ ఉష్ణోగ్రతలు 5డిగ్రీల వరకు హైద్రాబాద్ నగరంతో పాటు ఇతర జిల్లాలతో 7–9 డిగ్రీల వరకు తగ్గే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. కరీంనగర్ జిల్లా వాతావరణ పరిస్థితులు ఈ విధంగా ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. చింతకుంటలో 13 సెంటీగ్రేడ్, ఆసిఫ్‌నగర్‌లో 13.7, ఇందుర్తి 14, జమ్మికుంట 14.2, కొత్తపల్లి, రేణుగుంట 14.3, వీణవంక 14.5, మల్యాల 14.6, ఆర్నకొండ 15,



తనుగుల, గంగాధర 15.2, బోర్నపల్లి, వెంకపల్లి, చిగురుమామిడి, బూరుగుపల్లి 15.2, ఖాసీంపేట 15.4, గట్టుదుద్దెనపల్లి 15.5, కొత్తగట్టు 15.7, దుర్శనపల్లి 15.8, నుస్తులాపూర్ 16.00, గుండి, గంగిపల్లి, తాడికల్‌లో 16.1 సెల్సియస్‌గా నమోదైనట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. రానున్న 5రోజుల పాటు, రైతులు, రైతుకూలీలు, ఇతర వ్యాపారులు చేసుకునేవారు ఉదయం 8గంటల తర్వాతనే బయటి పనులకు వెళ్లాలని ఎముకలు కొరికే చలి నమోదు అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని, వాతావరణ శాఖ అధికారులు వెల్లడిస్తున్నారు. ఈ 5రోజులు అందరి ఆరోగ్యాలు కాపాడుకోవాలంటే తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# అక్రమ అరెస్టులకు భయపడే ప్రసక్తే లేదు

**- మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు**

జమ్మికుంట టౌన్ ప్రభాత వార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అక్రమ అరెస్టులకు భయపడే ప్రసక్తే లేదని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్, ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు పై వచ్చిన అభియోగాలను ఆయన తీవ్రంగా ఖండించారు. కేటీఆర్ ఏసీబీ విచారణలో భాగంగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్ రావు ని జమ్మికుంట పోలీసులు ముందస్తుగా వారి నివాసంలో హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ నాయకులపై కక్షపూరితంగా వ్యవహరిస్తుందని, ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. ప్రజలను మాయమాటలు చెప్పి మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలుపర్చడంలో విఫలమైందని అన్నారు.

# ప్రజల పక్షాన ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది

**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ రూరల్ ప్రభాత వార్త:



ప్రజల పక్షాన ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ మండల పరిషత్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను, లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రజల పక్షాన నిలబడి ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించి ప్రజల సమస్యలపై కాంగ్రెస్ పార్టీ పోరాటం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తున్నమన్నారు. రాజన్న ఆలయం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందన్నారు. కొన్ని అంశాలపై ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజలు ఎవరు నమ్మవద్దని, ప్రభుత్వంపై తప్పుడు కూతలు కుస్తే, ప్రజలు ప్రజా క్షేత్రంలో బుద్ది చెప్పాలన్నారు. మొన్నటి రోజున బీఆర్ఎస్ నేతలు అర్ధనగ్న నిరసనలు ఎందుకు చేశారని, తొందర్లోనే ప్రజలు బీఆర్ఎస్ నేతల లాగులు ఊడదీస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, వైస్ చైర్మన్ రాకేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్,సింగిల్ విండో డైరెక్టర్ తోటరాజు నాయకులు అజయ్, శ్రీనివాస్, పుల్కం రాజు,మస్తాన్, గూడూరి మధు, తదితరులు ఉన్నారు.

# పిల్లల తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలుపుకోవాలి

**- పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ**

**- జ్యోతి బాపూలే బిసి వెల్ఫేర్ హాస్టల్‌లో ఆకస్మిక తనిఖీ**



గోదావరిఖని, ప్రభాతవార్త.

ప్రభుత్వంపై నమ్మకంతో తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ హాస్టల్స్‌లో చేర్పుతారని, వారి నమ్మకాన్ని నిలుపుకునేలా సొంత పిల్లల వలె వారిని చూసుకోవాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. గోదావరిఖని ప్రశాంత్ నగర్‌లోని జ్యోతి బాపూలే బిసి వెల్ఫేర్ హాస్టల్‌ను పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, వాష్ రూమ్స్, భోజన శాల పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. వాష్ రూమ్స్ నీటిగా లేకపోవడంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. భోజనం మెనూ ప్రకారం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కష్టపడి చదువుకోవాలని, అప్పుడే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని విద్యార్థులకు సూచించారు. ఈ మధ్య ఫుడ్ పాయిజన్ కేసులు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో హాస్టల్స్‌లో తనిఖీ చేసినట్లు తెలిపారు. విద్యార్థులకు హాస్టల్స్‌లో నాణ్యమైన ఆహారం అందించాలని, ఫుడ్ పాయిజన్ కేసులో చోటు చేసుకోకుండా చూసుకోవాలని సూచించారు. ఎంపీ దృష్టికి హాస్టల్‌లో నెలకొన్న సమస్యలపై తెలిపారు. ఎంపీ లాడ్స్ నుంచి నిధులు మంజూరు చేసి, పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# రామగుండం ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని రాంమందిర్ ఏరియాలోని కోదండ రామాలయంలో, అయ్యప్ప స్వామి దేవాలయంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ, అర్చకులు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పూర్ణ కుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టారు. రామగుండం ప్రజలను చల్లంగా చూడాలని వేడుకున్నారు. నియోజక వర్గంను మరింత అభివృద్ధి చేసేందుకు తనకు శక్తిని ప్రసాదించాలని వేడుకున్నారు. అనంతరం భక్తులను పలకరిస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్లు, నాయకులున్నారు.